303601




SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

# ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ సోమవారం 22—2—1971 Regd. H. No. 506 THE ANDHRA PAIRIKA సంపుటి 57 సంచిక 318 6 పుటలు 12 పైసలు




# కేరళ ఎస్.జి.ఓ.ల సమ్మె విరమణ

## కార్యాచరణ సంఘం ప్రకటన

### జనవరి మొదలు రు. 11 నుంచి 17 లవరకు వేతనాల పెంపుదలకు ప్రభుత్వం అంగీకారం

తిరువేంద్రం, ఫిబ్రవరి 21 :

కేరళ ప్రభుత్వోద్యోగులు 12 రోజులుగా కొనసాగిస్తున్న సమ్మె నేడు విరమణ జరిగింది. సోమవారం నుంచి ఉద్యోగులు పనిలోకి వస్తారు

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కార్యాచరణ సంఘం కన్వీనర్ శ్రీ వి. వి. జోసెప్ నేటి మధ్యాహ్నం ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్‌తో సమాలోచనలు జరిపిన అనంతరం సమ్మె విరమణ సంగతి ప్రకటించారు.

ప్రభుత్వోద్యోగులకు తాత్కాలిక సహాయముగా నెలకు రు. 11 నుంచి 17 లవరకు వేతనాల పెంపుదల జరుగుతుంది.

ఈ పెంపుదల 1971 జనవరినుంచి అమలులోకి వస్తుంది.

ఈ విధంగా ఉద్యోగుల వేతనాల పెంపుదల వల్ల ప్రభుత్వానికి అయిదు కోట్ల రూపాయలు అదనంగా వ్యయం కాగలదని అంచనా వేస్తున్నారు. సమ్మె ప్రారంభానికి ముందు వాలుగు కోట్ల రూపాయల వరకు వేతనాలు పెంచడానికి ముఖ్యమంత్రి అంగీకరించారు.

సమ్మె కాలాన్ని ఉద్యోగులు డ్యూటీలో వున్నట్లుగా పరిగణిస్తారు. వాటిని భర్తీ చేయడానికి తొమ్మిది రెండవ శనివారాలు ఉద్యోగులు పని చేయడానికి అంగీకరించారు.

## ముగ్గురు నక్సలైట్ నాయకుల వధ

### పంజాబ్‌లో పోలీసులతో జరిగిన సంఘర్షణలలో

చండీగఢ్, ఫిబ్రవరి 21 : పంజాబ్‌కు చెందిన ముగ్గురు నక్సలైటు నాయకులు విన్న పోలీసులతో జరిగిన సంఘర్షణలో మరణించారని ఇక్కడికి అందిన అధికార నివేదికలు పట్టి తెలుస్తోంది. వీరిపేర్లు దేవ్‌సింగ్, జోగిందర్‌సింగ్, అజిత్‌రాయ్.

దేవ్‌సింగ్ కొద్దిరోజుల క్రితం పోలీసు కస్టడీనుంచి తప్పించుకొనిపోయాడు. అనేక హత్యాచేరాలలో ఈతనికోసం గాలిస్తున్నారు. వీరిలో పట్టి ఇచ్చిన వారికి బహుమతి కూడా ప్రకటించారు.

గంగువాల్ సమీపంలో జరిగిన సంఘర్షణలో దేవ్‌సింగ్, హోషియార్‌పూర్‌కు 72 కిలోమీటర్ల దూరంలోని నైరా పట్టణ సమీపంలో జరిగిన మరో సంఘర్షణలో తక్కిన ఇద్దరూ చనిపోయారు.

వారినుంచి ఒక రివాల్వరు, రెండు చేతి బాంబులు, నక్సలైట్ సాహిత్యం పట్టుబడ్డాయి.

హోషియార్‌పూర్ జిల్లాలోని ముగ్గురు జాస్తాములను హత్య చేయడానికి నక్సలైట్లు కుట్రపన్నుతున్నట్లు పోలీసులు చెప్పారు.

## పెంపుదలకు ప్రభుత్వం అంగీకారం

తిరువేంద్రం, ఫిబ్రవరి 21 :

కేరళ ప్రభుత్వోద్యోగులు 12 రోజులుగా కొనసాగిస్తున్న సమ్మె నేడు విరమణ జరిగింది. సోమవారం నుంచి ఉద్యోగులు పనిలోకి వస్తారు

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కార్యాచరణ సంఘం కన్వీనర్ శ్రీ వి. వి. జోసెప్ నేటి మధ్యాహ్నం ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్‌తో సమాలోచనలు జరిపిన అనంతరం సమ్మె విరమణ సంగతి ప్రకటించారు.

ప్రభుత్వోద్యోగులకు తాత్కాలిక సహాయముగా నెలకు రు. 11 నుంచి 17 లవరకు వేతనాల పెంపుదల జరుగుతుంది.

ఈ పెంపుదల 1971 జనవరినుంచి అమలులోకి వస్తుంది.

ఈ విధంగా ఉద్యోగుల వేతనాల పెంపుదల వల్ల ప్రభుత్వానికి అయిదు కోట్ల రూపాయలు అదనంగా వ్యయం కాగలదని అంచనా వేస్తున్నారు. సమ్మె ప్రారంభానికి ముందు వాలుగు కోట్ల రూపాయల వరకు వేతనాలు పెంచడానికి ముఖ్యమంత్రి అంగీకరించారు.

సమ్మె కాలాన్ని ఉద్యోగులు డ్యూటీలో వున్నట్లుగా పరిగణిస్తారు. వాటిని భర్తీ చేయడానికి తొమ్మిది రెండవ శనివారాలు ఉద్యోగులు పని చేయడానికి అంగీకరించారు.

## హేమంత బసు అంతిమ యాత్ర

కలకత్తా, ఫిబ్రవరి 21 : కలకత్తాలో విన్న దారుణంగా హత్య కావింపబడిన పార్వర్డ్ బ్లాక్ అధ్యక్షుడు శ్రీ హేమంతకుమార్ బసు భవుతికదేహం నేడు పెద్ద ఊరేగింపుగా శ్మశాన వాటికకు తీసుకు వెళ్లబడింది.

నేటి ఉదయం శ్యాంపూరు పోలీసు స్టేషన్ ప్రాంతంలోని దేబబంధు పార్కునుండి ఈ ఊరేగింపు బయలుదేరింది.

ఈ ప్రాంతంలో అధిక సంఖ్యలో సైనిక శకటాలు గీస్తీ తిరుగుతుండటం కనిపించింది.

వల్లబ్యాడ్జీలు ధరించిన పార్వర్డ్ బ్లాక్ కార్యకర్తలు సరళ సంఖ్యలో ఈ ప్రాంతంలో అగుపించారు. తమ ప్రియతమ నాయకుని కడసారి దర్శించటానికై వేలాది స్త్రీలు పురుషులు పిల్లలు పిల్లలు, మేడలపైన నిల్చున్నారు.

### ఊరేగింపుదారులతో మార్క్సిస్టుల కొట్లాట

కలకత్తా, ఫిబ్రవరి 21 : శ్రీ హేమంత కుమార్ మృతదేహాన్ని నేడు ఊరేగింపుగా శ్మశాన వాటికకు అంత్యక్రియలకై తీసుకు వెడుతుండగా మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, శోక తప్తులైవున్న స్వర్గీయ బసు అనుచరులు ఉత్తర కలకత్తాలో రాళ్లతో కొట్లాటకు దిగారు.

పాటుటోలా ప్రాంతంలో మార్క్సిస్టు కార్యాలయంపై పార్టీ పతాకం ఎగురుతుండటం చూసి ఊరేగింపులో వెళ్లేవారు దీనిని సగానికి దింపివేశారు. ఆ తరువాత ఇరు వర్గాలకు వాగ్యుద్ధం జరిగింది. దరివిలి ఒకరిపై ఒకరు రాళ్లు విసురుకున్నారు.

ఇరువర్గాల నాయకులు పోలీసుల జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

—:o:—

## విజయవాడలో ప్రెస్ ఇన్‌ఫర్మేషన్ బ్యూరో కార్యాలయం

### ఈ ఏడాదే ఎత్తాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 : ఈ ఏడాది విజయవాడలోను, ఇండోర్‌లోను ప్రెస్ ఇన్‌ఫర్మేషన్ బ్యూరో పి. ఐ. బి. కార్యాలయాలను ప్రారంభిస్తారు. కేంద్ర రేడియో, సమాచార మంత్రిత్వ శాఖ ఈ మేరకు ఒక నిర్ణయం తీసుకున్నది.

ఈ రెండు కార్యాలయాల ప్రారంభంతో పి. ఐ. బి. కి. మొత్తం 25 ప్రాంతీయ, ఉపకార్యాలయాలు వుంటాయి. ఇంటలో మూడింటిని గత ఏడాది ఇంఫాల్, అగర్తలా, పాణాజీలలో ప్రారంభించారు.

## విమానస్థావరం రక్షక సిబ్బంది పైదుండగులదాడి

### 220 తూటాలు, 9 రైఫిళ్ళు అపహరణ :

### దక్షిణ కలకత్తాలో సంఘటన

కలకత్తా, ఫిబ్రవరి 21 : దక్షిణ కలకత్తాలోని బెహాలా విమాన స్థావరంవద్ద గస్తీ విధిలో వున్న జాతీయ స్వచ్ఛంద దళం సిబ్బందిమీదనేటితెల్లవారు రూమున కొందరు దుండగులు తొమ్మిది రైఫిళ్లు 220 తూటాలను లాక్కుని పారిపోయారు.

పోలీసువారు చెబుతున్న దానిని బట్టి సుమారు 15 మంది రివాల్వర్లు, మరతుపాకి ధరించి వచ్చారనీ, గస్తీలో వున్న తొమ్మిదిమంది వద్దనుండి ఆయుధాలు తూటాలూ తీసుకువెళ్లారని తెలుస్తున్నది.

దుండగులు పదిలెల్లిన అయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఈ సంఘటన విషయం తెలియగానే పోలీసు ఐ. జి. శ్రీ పి. కె. బసు, డి. ఐ. జి. కల్యాణ్ చక్రవర్తి, పోలీసు సూపరింటెండెంటు శ్రీ అశోక్ చక్రవర్తి, జిల్లా మేజిస్ట్రేటు శ్రీ రమేన్‌సేన్ గుప్త మొదలైన ఉన్నతాధికారులు హుటాహుటిగా బయలుదేరి వెళ్లారు.

చోరీకాబడిన ఆయుధాలు, తూటాలను తిరిగి స్వాధీనం చేసుకొనటానికై విమాన స్థావరం వున్న ప్రాంతంలో నిన్న ఉదయం మండి కర్ఫ్యూ విధించారు.

### హుగ్లీ నదిలో రెండు శవాలు

ఉత్తర కలకత్తాలో నిన్న హుగ్లీనదిలో రెండు శవాలను పోలీసులు కనుగొన్నారు. ఈ రెండు శవాలపైన ఎన్నో కత్తిపోట్లు వున్నాయి.

ఉత్తర కలకత్తాలో నిన్న రాత్రి పోలీసులు జరిపిన పెద్ద గాలింపులో 280 బాంబులు, ఒకవైపు తుపాకి, నాలుగు తొమ్మిది బాంబులు, రెండు పెద్ద బాంబులు పట్టుబడ్డాయి. ఈ సందర్భంలో 32 మందిని అరెస్టు చేశారు.

నిన్న ఈ ప్రాంతంలో నక్సలైట్లు మార్క్సిస్టు యువకుల మధ్య జరిగిన కొట్లాటలో ఈ గాలింపు జరిగినట్లు తెలుస్తున్నది.

ఐదేళ్ల గంటలపాటు జరిగిన ఈ కొట్లాటలో ఎందరో యువకులు దెబ్బలు తగిలినట్లు తెలుస్తున్నది.

### సంస్కృత పండిట్ కాల్చివేత

అల్‌వాల్, ఫిబ్రవరి 21 స్థానిక జాతీయ సంస్కృత పాఠశాలలోని సంస్కృతోపాధ్యాయుడు శ్రీ సురేంద్రనాథ్‌చక్రవర్తిని శిబిరం నగర్‌లో ఆయన గృహంలో ముఖద్వారం వద్ద ముసుగులు కప్పుకున్న యువ బృందం శుక్రవారం సాయంకాలం కాల్చి చంపివేసినట్లు ఇక్కడికి సమాచారం అందింది.

శ్రీ చక్రవర్తి బంగ్లాకాంగ్రెస్ అనుయాయి అని, ఆయన దగ్గర వున్న జేబు డబ్బుల కవరును కూడా వారు లాక్కున్నారని వార్త వచ్చింది.

### తివ్రవాదుల కాల్చివేత

దక్షిణ కలకత్తాలో నిన్న తీవ్రవాదులకు పోలీసులకు జరిగిన కొట్లాటలో పోలీసులు ఇద్దరు తీవ్రవాదులను కాల్చి చంపారు.

పోలీసు డిప్యూటీ కమిషనర్ చెప్పిన సమాచారం ప్రకారం తీవ్రవాదులలో ఒకడిని పూర్తినుండి ఇక్కడకు తీసుకువచ్చారనీ, తాను తీవ్రవాదుల స్థావరాలు చూపిస్తానని అతడు పోలీసులను కొన్నిచోట్లకు తీసుకు వెళ్లాడు, అక్కడికి వెళ్లగానే కొందరు దుండగులు వీరిపై బాంబులు విసిరారనీ తెలుస్తున్నది. ఆ సందర్భంలో ఆరుగురు పోలీసులకు దెబ్బలు తగిలినట్లు తెలుస్తున్నది.

దుండగులపై పోలీసులు 10 రౌండ్లు కాల్చారు. నిర్బంధితుడు పారిపోయాడుగా పోలీసులు అతడిని కాల్చి చంపారు.

## కరియప్పకు సమర్థన

### మాజీ సైన్యాధికారుల ప్రకటన

బొంబాయి, ఫిబ్రవరి 21 : లోక్‌సభ ఎన్నికలకు ఇండిపెండెంటు అభ్యర్థిగా ఈశాన్య బొంబాయి నియోజకవర్గంనుంచి ఇండిపెండెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న జనరల్ కె. ఎం.కరియప్పకు కోటు చేయవలసిందిగా ఆ నియోజకవర్గం వోటర్లను కోరుతూ లెఫ్టినెంట్ జనరల్ దోరట్ (రిటైర్డ్) నౌకా, వైమానిక దళాలకు చెందిన పురి తొమ్మిదిమంది రిటైర్డు అధికారులు విజ్ఞప్తి చేశారు.

జనరల్ కరియప్ప, ఆధునికమైన యుద్ధాన్ని ఒక్కటికూడా చూడలేదని ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ విమర్శించినట్లుగా వచ్చిన వార్తలను గురించి శ్రీ దోరట్ నిలేఖరులతో మాట్లాడుతూ, జనరల్ కరియప్ప కాశ్మీర్ యుద్ధాన్ని నిర్వహించారని, చీనీయ ప్రపంచ యుద్ధంలో మధ్య ఆసియా, బర్మా రంగాలలో పాల్గొన్నారని వివరించారు.

మహారాష్ట్రంలోని తారాకు చెందిన మాజీ సైనికులు జనరల్ కరియప్పకు అనుకూలంగా ప్రచారాన్ని ప్రారంభించగలరన్నారు.

రాష్ట్రపతికి విజ్ఞప్తులు చేసినా రాజ్యసభలో మాజీ— సైనికులకు తగిన ప్రాతినిధ్యమివ్వకపోవడం శోచనీయమని కూడా శ్రీ దోరట్ అన్నారు.

'నేను కొత్తకాంగ్రెసూ, మా అవిడ పాత కాంగ్రెసూ, మా అబ్బాయి రస్యా పార్టీ, మా తమ్ముడు చైనా పార్టీ, మా అమ్మాయి స్వతంత్రా, మా మనమడు జనసంఘం.'

## హైదరాబాద్ వద్ద విమాన ప్రమాదం

### ఇద్దరి మృతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: హైదరాబాద్ సమీపంలో నిన్న భారత వైమానిక దళానికి చెందిన ఒక విమానం పతనం కావడంతో అందులో వున్న ఫ్లయిట్ లెఫ్టినెంట్ సి. ఎస్. కన్వార్, ఫ్లయిట్ కేడెట్ ఎ. జి. మంత్రేలు మరణించారని అధికారయుతంగా ప్రకటించారు.

శిక్షణ సమయంలో విమాన దళ అకాడెమీ పరిసరంలోనే ఈ విమానం కూలి పోయినట్లు తెలుస్తున్నది. దర్యాప్తునకు ఉత్తర్వులు చేశారు.

## మైసూరులో ఉభయ కాంగ్రెస్‌ల పరస్పరారోపణలు

### రాష్ట్రంలో ఎన్నికల ప్రచారంలో ప్రధానాంశం

బెంగుళూరు, ఫిబ్రవరి 21: మైసూరులోలోను, దేశంలోని ఇతర ప్రాంతాలలోను 1967 ఎన్నికలలో కాంగ్రెసు వ్యతిరేక వాతావరణం ఏర్పడింది. ఈ సారి మైసూరులో ఇందిరాగాంధికి వ్యతిరేకంగాను, నిజలింగప్పకు వ్యతిరేకంగాను ప్రచారం కొనసాగుతున్నది.

మొత్తంమీద రెండు కాంగ్రెసుల పరస్పర వ్యతిరేక ప్రచారం ముమ్మరంగా సాగుతున్నట్లు కనిపిస్తున్నది.

కావేరినది జలాల సమస్యను మైసూరు మహారాష్ట్ర సరిహద్దు సమస్యను సంస్థా కాంగ్రెసు తనకు అనుకూలంగా ప్రచారం చేసుకుంటూ కొత్త కాంగ్రెసు పై ఆరోపణలు చేస్తున్నది.

ఈ రెండు సమస్యలు పరిష్కారం కాకపోవడానికి శ్రీ నిజలింగప్ప శ్రీ ఎస్. కె. పాటిల్ ముఖ్య కారకులని కొత్త కాంగ్రెసు నాయకులు ప్రత్యారోపణ చేస్తున్నారు. ఈ రెండుపార్టీల నాయకులు సోషలిజమే తమ ధ్యేయమని చెప్పడంవల్ల గ్రామాలలోని ప్రజలు ఎటూ తోచని గందరగోళ స్థితిలో పడ్డారు.

కొత్తకాంగ్రెసుతరఫున శ్రీరామమంతయ్య తదితర నాయకులు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. కాగా కేంద్ర నాయకులు లభించక సంస్థా కాంగ్రెసు తరఫున ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ ఒక్కరే రాష్ట్రమంతా పర్యటించవలసివచ్చింది.

—:o:—

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 : చక్కెర ఫ్యాక్టరీలనుంచి 2.2 లక్షల టన్నుల లెవీ చక్కెరను 1.3 లక్షల టన్నుల స్వేచ్ఛా విపణిలో విక్రయించే చక్కెరను విడుదల చేయడానికి భారత ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు నిన్న ఇక్కడ అధికారి పూర్వకంగా ప్రకటించారు.

## అహ్మదాబాద్‌లో ఊరేగింపులపై నిషేధం

### ఎన్నికల కొట్లాటల ఫలితం

అహ్మదాబాద్, ఫిబ్రవరి 21 : నేటి ఉదయం షాపూర్ ప్రాంతంలో నానమవలివంక విధిలో జరిగిన రాజకీయ వర్గాల సంఘర్షణను పురస్కరించుకొని అహ్మదాబాద్‌లో సమావేశాలు ఊరేగింపులపై నిషేధం విధించారు. ఈ సంఘర్షణలో ముగ్గురు వ్యక్తులు కత్తిపోట్లకు గురిఅయ్యారు ఒకచోట గృహదహనం జరిగింది

కొత్త కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ ఇందులాల్ యాజ్ఞిక్‌కు చెందిన ఊరేగింపు, సంస్థా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ జైకృష్ణ హరివల్లభ దాస్‌కు గట్టి స్థావరంగా పేర్కొనబడుతున్న నానమవలివంక విధిలోకి ప్రవేశించినప్పుడు ఈ సంఘర్షణ జరిగినట్లు తెలుస్తున్నది

## శ్రీ బసు స్మృతి చిహ్నంగా బెంగాల్ ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు

### 'బంద్' కారణంగా కలకత్తాలో సోమవారం రైళ్ళ రాకపోకలు నిలుపుదల

కలకత్తా, ఫిబ్రవరి 21 :

నిన్న హత్యగావింపబడిన ఫార్వర్డ్ బ్లాక్ నాయకుడు మాజీ రాష్ట్ర మంత్రి అయిన శ్రీ హేమంతకుమార్ బసు స్మృతి చిహ్నంగా రేపు 22వ తేదీన పశ్చిమబెంగాల్ ప్రభుత్వ కార్యాలయాలన్నీ మూసివేయబడతాయని రాష్ట్ర హోంశాఖ కార్యదర్శి శ్రీ బి ఆర్ గుప్త ప్రకటించారు

సోమవారం జరుగనున్న బెంగాల్ బంద్ సందర్భంగా తూర్పురైల్వేవారు పట్టణ పరిసరాలలో రైళ్ల రాకపోకలు నిలుపు చేయగలమని ప్రకటించారు.

దూరప్రాంతాలనుంచి కలకత్తాకు వచ్చే రైళ్లను రాష్ట్ర సరిహద్దులకు అవతల అనువైన స్టేషన్‌లలో నిలుపు చేస్తారు.

సోమవారం హావరాకు చేరవలసిన ఏర్‌కండిషన్ ఎక్స్‌ప్రెస్ రైలును ధన్‌బాద్‌లో నిలుపు చేస్తారు. అక్కడినుండి సంగళవారంనాడు 81 అప్ రైలు నడుపుతారు.

ఫిబ్రవరి 22 వ తేదీన రాష్ట్రంలో పూర్తిగా బంద్ జరుపాలని అనేక కార్మిక సంఘాలు నిన్న పిలుపునిచ్చాయి. శ్రీ హేమంత కుమార్‌బసు హత్యకు నిరసనగా తీవ్రమైన ఆగ్రహంతో యీ బంద్ జరుపాలని యీ కార్మిక సంఘాలు కోరాయి.

కార్మిక సంఘాల నాయకులు నిన్న ఒక ప్రకటన చేస్తూ రాష్ట్రంలో హత్యాకాండలో అశాంతిని ఉద్రిక్తతను సృష్టించాలని మార్క్సిస్టు పార్టీ చేస్తున్న ప్రయత్నాలవలన తీవ్రమైన పరిస్థితి ఏర్పడింది అని అన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో ఈ ఉద్రిక్త పరిస్థితికి నిరసనగా సంస్థల నిర్వాహకులు, కార్మికులు ఈ బంద్‌లో పాల్గొనగలరని తాము ఆశిస్తున్నట్లు వామపక్ష కార్మిక సంఘాల నాయకులు ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.

### 12 మంది అభ్యర్థులకు పోలీసుల రక్షణ

పశ్చిమ బెంగాల్‌లో మధ్యంతర ఎన్నికలలో అభ్యర్థులుగా పోటీ చేస్తున్న సుమారు 12 మంది అభ్యర్థులకు పోలీసుల రక్షణ ఏర్పాటు చేయబడింది.

పోలీసు కమిషనర్ శ్రీ రంజిత్‌గుప్త నిన్న విలేఖరులతో ప్రసంగిస్తూ శ్రీ హేమంతబసు హత్య తరువాత ఒక అభ్యర్థి తమకు కూడ పోలీసు రక్షణ యివ్వవలసిందిగా కోరారని తెలిపారు.

శ్రీ బసు హత్యపై అపరాధపరిశోధక డిప్యూటీ కమిషనర్ శ్రీ దేవిరాయ్ యితర అధికారులు దర్యాప్తు జరుపుతున్నారని కమిషనర్ వెల్లడించారు.

### రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం

పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికలలో పాల్గొనే రాజకీయ పక్షాలన్నీ పూర్తిగా దవర్జన్యకాండను గర్హించేటట్లు చేయుటానికి తాము త్వరలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి శ్రీ రాఘవన్ నిన్న విలేఖరులకు తెలిపారు.

## శ్రీ బసు హత్య

### రాష్ట్రపతిగాడసంతాపం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: అఖిలభారత ఫార్వర్డ్ బ్లాక్ అధ్యక్షుడు శ్రీ హేమంతకుమార్ బసు హత్యపై రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి తమగాడసంతాపాన్ని ప్రకటించారు. శ్రీ బసును ఉత్తర కలకత్తాలో నిన్న ఉదయం దుండగులు హత్య చేశారు.

బెంగాల్‌లోని కొన్ని ప్రాంతాలలో ఇటీవల జరుగుతున్న సంఘటనలు సదాలోచన గల వారందరికీ దిగ్భ్రమ కలుగజేస్తున్నవని, దవుర్జన్య చర్యల అణచివేతకు గట్టి చర్యలు గైకొనడం అవసరమని ఎలాంటి పరిస్థితిలోనూ దవుర్జన్య చర్యలు సహించబడవన్న గుర్తింపు కలుగజేయాలని ఆయన తెలిపారు.

రాష్ట్రపతి సంతాప సందేశాన్ని పశ్చిమ బెంగాల్ గవర్నర్ శ్రీ ఎస్. ఎస్. ధావన్‌కు పంపారు.

శ్రీ హేమంతకుమార్‌బసు గొప్ప దేశభక్తుడని భారత స్వాతంత్ర్య సమర చరిత్రలో ప్రముఖ స్థానం అలంకరించిన వ్యక్తి అని రాష్ట్రపతి జోహారులర్పించారు.

## హేమంతబసు హత్యపై దర్యాప్తు

### మరొకనికి నిర్బంధం

కలకత్తా, ఫిబ్రవరి 21: శ్రీ హేమంత కుమార్ బసు హత్య సందర్భంగా ప్రత్యేకించి దవుర్జన్య చర్యలు సహించబడవన్న గుర్తింపు కలుగజేయాలని ఆయన తెలిపారు.

రాష్ట్రపతి సంతాప సందేశాన్ని పశ్చిమ బెంగాల్ గవర్నర్ శ్రీ ఎస్. ఎస్. ధావన్‌కు పంపారు.

శ్రీ హేమంతకుమార్‌బసు గొప్ప దేశభక్తుడని భారత స్వాతంత్ర్య సమర చరిత్రలో ప్రముఖ స్థానం అలంకరించిన వ్యక్తి అని రాష్ట్రపతి జోహారులర్పించారు.

## సంకీర్ణ ప్రభుత్వం వస్తే దేశభవిష్యత్తుకు ముప్పు

### ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి హెచ్చరిక

హజారీబాగ్, ఫిబ్రవరి 21 :

కొంబకు మధ్యంతర ఎన్నికలు జరిగి అనంతరం కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం కనుక ఏర్పడితే దేశ భవిష్యత్తు దెబ్బ తింటుందని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ హెచ్చరించారు.

ఇక్కడ జరిగిన పెద్ద ఎన్నికల సభలో శ్రీమతి గాంధి ప్రసంగిస్తూ అటువంటి ప్రమాద పరిస్థితి ఏర్పడని విధంగా తమ వోటుహక్కును వినియోగించుకొనవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు

వివిధ రాష్ట్రాలలో సంకీర్ణ ప్రభుత్వాలు ఎక్కడ ఏర్పడితే అక్కడ అవి అస్థిరమైనవని, ఏపీ సాధించలేనివని బుజువయ్యాయని, అభివృద్ధి పథకాలు విఫలం చెంది, దేశ ప్రగతి స్తంభించి పోవడానికి ఇది ప్రధాన కారణమని ఆమె అన్నారు.

జనసంఘ్‌ను ప్రధానమంత్రి విమర్శిస్తూ ఆ పార్టీ జాతి వ్యతిరేకమైనదనీ, పాతపాటు విధానాలవల్ల దేశ సమైక్యత దెబ్బతిన్నదన్నారు.

ఆ పార్టీ విధానాలు, కార్యక్రమాలవల్ల అప్పుతోపట్టరాదని ఆమె ప్రజలను హెచ్చరించారు

బ్యాంకుల జాతీయకరణను విమర్శించే వారిని శ్రీమతి గాంధి అడిగిస్తూ 1970 జూలై నవంబర్ మధ్య వ్యవసాయోత్పత్తి పెంపుదలకు జాతీయం అయిన బ్యాంకుల్ చిన్న రైతులకు 153 కోట్ల రూపాయల మేరకు అప్పులు ఇచ్చినవని తెలిపారు

పట్టణ ప్రాంతాల్లో కూడా టాక్సీ డ్రయివర్లు, స్కూటర్ డ్రయివర్లు లబ్ధి పొందారని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభించినవని ఆమె చెప్పారు.

## ఢిల్లీలో కొత్తకాంగ్రెస్ పార్టీ జనసంఘ్ మధ్య తీవ్రమైన పోటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:

రాజధానిలో జనసంఘ్‌కు వున్న ప్రాబల్యాన్ని లోక్‌సభ మధ్యంతర ఎన్నికలలో నిర్మూలనం చేయాలని కొత్త కాంగ్రెస్ చేసే ప్రయత్నానికి పోటీ చేస్తున్న అభ్యర్థులు అధిక సంఖ్యలో వుండటం అనేది సాధారణంగా ఆటంకం అయే అవకాశం వుంది.

రద్దయిన లోక్‌సభలో 7 ఢిల్లీ స్థానాలలోను 6 స్థానాలు జనసంఘం ఏర్పరిగా ఉండేవి. జనసంఘంకు ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్‌లోనైనా, ఢిల్లీ మ్యునిసిపల్ కార్పొరేషన్ పైనా కూడా ఆధిపత్యం ఉన్నది.

ఢిల్లీకి సంబంధించిన లోగిలిన సీటుకు కాంగ్రెసు నభ్యుడు ప్రాతినిధ్యం వహించేవారు.

అయితే కొత్తకాంగ్రెసుకు అనుకూలమైన ఒక అంశం నాలు పార్టీల ప్రాంతంలో అంతర్గతంగా ఇక్కడ రకిలిలు, వివాదాలు ఏర్పడి, చాలా నియోజకవర్గాలలో ప్రధాన భాగస్వామి పార్టీలు పరస్పరం పోటీగా నిలబడటం.

రద్దయిన లోక్‌సభలో 6 గురు జనసంఘం సభ్యులూ, ప్రస్తుతం పోటీ చేస్తున్న 64 మంది అభ్యర్థులు (30 మంది పార్టీ అభ్యర్థులు, 34 మంది ఇండిపెండెంట్‌లు) లోనూ ఉన్నారు. వీరిలో చాలా మంది, రాజకీయ ప్రాబల్యంపైన కంటె అధికంగా వ్యక్తిగతమైన సలుకుబడిపై తమ గెలుపుకు ఆధారపడుతున్నారు.

రాజధానిలో జరిగే అన్ని పోటీలు ప్రధానంగా జనసంఘం, కొత్తకాంగ్రెసు మధ్య చాలా తీవ్రంగా ఉండగలవని పరిశీలనలు పేర్కొంటున్నారు.

జనసంఘం అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారాన్ని చాలాముందే ప్రారంభించగా, కొత్త కాంగ్రెసు అభ్యర్థులు, ఆలస్యంగా ప్రారంభించారు. ప్రధానమంత్రి శ్రీమతి గాంధి నగరంలో జనవరి 31న పార్టీ ప్రచురోద్యమాన్ని ప్రారంభించేదాకా అసలు కొత్తకాంగ్రెసు అభ్యర్థులు పేర్లు ప్రకటించబడలేదు. ఆ

మిగతా 5 వ పేజీలో

## పద్మశ్రీ స్థానం నరసింహారావు కాలధర్మం

తెనాలి, ఫిబ్రవరి 21 :

ప్రముఖ రంగస్థల నటుడు, పద్మశ్రీ స్థానం నరసింహారావు నేడు ఉదయం 11-30 గంటలకు కాలధర్మం చెందారు.

శ్రీ స్థానం వయస్సు 68 సంవత్సరాలు. గత ఏడు సంవత్సరాలుగా ఈయన ఆంధ్ర రాష్ట్ర రంగంలో ప్రసిద్ధులు. స్త్రీల పాత్రలు ధరించడం శ్రీ స్థానం ప్రత్యేకత.

గత ఏడాదిన్నరముంచి శ్రీ స్థానం నిద్రలేమితో బాధ పడుతున్నారు. నిన్న పరిస్థితి విషమించగా ఆయనను ఆసుపత్రిలో చేర్చారు.

శ్రీ స్థానం భార్య, ఒక కుమార్తె, ఒక సోదరి ఉన్నారు.

ఆసుపత్రిలో డాక్టర్లు నిరాశను వెలిబుచ్చగా, ఆయనను ఇంటికి తీసుకువచ్చారు. అయిన ఉదయం 11—30 గంటలకు ఇంటివద్ద మరణించారు.

శ్రీ స్థానం 1902 లో సెప్టెంబర్ 23 న

(మిగతా 5 వ పేజీలో)

ఆంధ్రపత్రిక

మద్రాసు & విజయవాడ

చందాదార్లకు విజ్ఞప్తి

వస్త్రాల ఉత్పత్తి ఖర్చులు, న్యూస్ ప్రింటు ధర, రవాణా ఖర్చులు విపరీతంగా పెరిగినందున తేది 1—3—1971 నుండి ఆంధ్రపత్రిక వెల ఈక్రింది విధంగా మార్పు చేయవలసి వచ్చింది.

దినపత్రిక విడిప్రతి ... 15 పైసలు
ఆదివారపు పత్రిక ... 18 పైసలు

కొత్త చందా వివరములు (ఆదివారం సంచికతో సహా)

| | ఏజంటు ద్వారా రూ. పై. | పోస్టు ద్వారా రూ. పై. |
|---|---|---|
| సంవత్సరం ... | 54—60 | 63—00 |
| అర్ధ సంవత్సరం ... | 27—30 | 31—50 |
| 3 మాసములు ... | 13—65 | 15—75 |
| వెలకం ... | 4—55 | 5—25 |

మా పాఠకులు, పత్రికాభిమానులు పై మార్పును గమనించి తమ చందా పైకమును పై విధముగా చెల్లించి యీప్రతిపత్రి పరామర్శిస్తూ అందజేయ గలరని ఆశిస్తున్నాము.

గమనిక :— ప్రస్తుత చందాదార్ల పైకమును తేది 1—3—1971 నుండి క్రొత్త చందా లెక్కన తెనుగుణముగా చందా గడువును పరిగణించగలము.

మేనేజరు,
ఆంధ్రపత్రిక

## మాచవరం గ్రామ పంచాయతి

### మాచవరం అమలాపురం తాలూకా

### టెండరు

శ్రీ ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ కార్యదర్శివారి మెమోరాండం నెం. 289/Pts III/71—1 తేది 30—1—71వ తేదిగల ఆర్డరు ప్రకారమున్నూ మరియు మాచవరం పంచాయితీ తీర్మానము 281/16—2—71 ననుసరించియు మాచవరం పంచాయితీకి చెందిన ఆబాబీపేట పశువుల సంతలో ది. 1—4—1971వ సంవత్సరమునుండి యీ క్రింది వివరించిన ప్రకారము సరకు సంతకు విక్రయించుటకు తీసుకునిరాబడి నట్టియు, లేక విక్రయింపబడిన పశువులపై రుసుములు వసూలుచేయబడునని ఇందుమూలముగా ప్రకటించడమైయింది.

1. సుంకము, ఎద్దు, దున్న ఎద్దు (గిత్త), ఆవు మరియు గేదె దున్నపోతు పశువు ఒక్కంటికి— 1.00 (ఒక్కరూపాయిమాత్రం)
2. గొర్రె, మేక, పంది మరియు గుర్రపావయోగమునకు 0—25 (ఇరవై అయిదు పైసలు మాత్రం) ఉపయోగపడు ఇతర చిన్న జంతువు ఒక్కొక్కంటికి—

గ్రామ పంచాయితీ, మాచవరం, తే 17.2.71 | (సం) వి. నరసింహమూర్తి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

## మాచవరం గ్రామ పంచాయతి

### టెండరు నోటీసు

తూర్పు గోదావరిజిల్లా, అమలాపురం తాలూకా మాచవరం గ్రామపంచాయితీ పరిధిలో యీ కింద ఉపవివరించబడిన రోడ్డు పన్ను వేలము నిమిత్తము 30—4—71 లోగా పూర్తి వివరములు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని, వారి అనుమతిపొందిన మరియొకవిధేగాని తే. 1—3—71వ తేదీ సాయంకాలము మధ్యాహ్నం 3 గంటల వరకు రిజిస్టర్డు కంట్రాక్టరుల నుండి సీల్డు టెండరులు స్వీకరింపబడునవియు, దాఖలు కాబడ్డ టెండర్లు అదే రోజున మధ్యాహ్నము 3—30 నిముషములకు హాజరయిన టెండరు దార్ల సమక్షములో పంచాయితీ ఆఫీసులో తెరువబడునవియు; ఇందుమూలముగా ప్రకటించడమైనది. పాస్టేజీలు రేట్లపై 5 శాతం ధరావతు చెల్లించవలెను. ఇతర వివరములు, షరతులు పనిచేయు ఆఫీసు పనివేళలు కాలములో యీ పంచాయితీ ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

| వ. నెం. | పని వివరము | ఎస్టిమేటుమొత్తం |
|---|---|---|
| 1. | విలేజ్ డాన్సిడిస్పెన్సరీనుండి గుత్తల సుబ్రహ్మణ్యం ఇంటివరకు గల రోడ్డు రిపేటులు చేయుట. | రు. పై. 5000—0.0 |
| 2. | కోరుపాటి అగ్రహారం రోడ్డు దిన్నా విద్యుద్యోగి మోటారు సెబ్స్టేషను నుండి నందెవువారిపాలెం రోడ్డు వరకు మెటలుతో సెయిల్ చెస్ చేయుట. | 5000—00 |
| 3. | బెహరామూర్తి అగ్రహారం రోడ్డు రిపేటులు చేయుట. | 5000—00 |
| 4. | వాగాబత్తులవారిపాలెం రోడ్డు పైపేట్ రోడ్డునుండి కొర్లపాటి పంచవన్న భూముల వరకు గల రోడ్డు రిపేటులుచేయుట | 3800—00 |
| 5. | నందమవారిపాలెం హరిజనపేట రోడ్డు రిపేటులు చేయుట. | 2000—00 |
| 6. | నత్తవుసీ ప్రజాగ్రామ నిధినుండి మసీదు వరకు గల రోడ్డు రిపేటులు చేయుట. | 1400—00 |
| 7. | బాబాలు రోడ్డు, పైపేట్ రోడ్డునుండి ఏడుకొండలు ఇంటి వరకు గల రోడ్డు రిపేటులు చేయుట. | 1200—00 |
| 8. | మిల్లు రోడ్డు రిపేరు చేయుట. | 1000—00 |
| 9. | జనరల్ మార్కెట్ రోడ్డు శ్రీ నందెవు కృష్ణమూర్తి ఇండి ఎద్దు నుండి శ్రీ రవణం సత్యనారాయణగారి ఇంటి వరకు రిపేటులు చేయుట. | 1000—00 |

గ్రామపంచాయితీ, మాచవరం. | (సం) వి. నరసింహమూర్తి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

## మైసూరు ప్రభుత్వము

### బీఫ్ టెండరు నోటిఫికేషన్ / 12.2.71

ఈ క్రింద వివరించిన పనులకు ఒక్కొక్క దానికి విడిగా డూప్లికేటులో టెండరు దారు పూర్తి సంతకము మరియు అడ్రసు గుర్తింపబడిన సీలుచేసిన అలాటుమెంటు రేటు టెండర్లు నిర్ణీత కంట్రాక్టు ఫారములలో, మైసూరు పి. డబ్ల్యు. డి. యందు రిజిస్టరై యున్న కంట్రాక్టర్లనుండి కోరబడుచున్నవి. సదరు టెండర్లలో వారి రిజిస్ట్రేషన్ నెంబరు మరియు తరగతికూడా స్పష్టపరుచవలెను. టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. నెం. 6 కెనాల్ డివిజన్, బళ్లారివారిచే తేది 27—2—1971 సా. 4 గంటల వరకు అందుకొనబడగలవు.

టెండర్లు అదే దినము, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారిచే, పాల్గొనియున్న యెడల ఆ సమయమునందు హాజరైయుండిన టెండరర్లు, లేక వారి ప్రతినిధుల యెదుట తెరువబడును.

టెండరు నెద్యూలు కాపీ ఒక్కింటికి ఒక్కొక్క పనికి విడి విడిగా రూ. 5 చెల్లించి పొందవలెను.

| పనుల నెం. | పని పేరు | టెండరు కాలిచిన పని విలువ రూ.లలో | ఎం. డి. నెంబరు | టెండరు నెంబరు రిజి. కంట్రాక్టరు యొక్క | పనిముగించు గడువు | పిలుపు నెంబరు |
|---|---|---|---|---|---|---|
| 1. | రాయని కె. బెల్‌గాల్ తాలూకు 6.6.228 కాజవే నిర్మాణపు కొన్ని పనులు. | 24650 | 616 | IV క్లాస్ & ఆపైన | 6నెలలు | 2వక్లాసు |
| 2. | హెచ్‌హొన్నపల్లి పాండర్‌రోడ్ పార్టు బి పిడ 5.25 కి.మీ. వద్ద కాజవే నిర్మాణం | 78393 | 1960 | III క్లాస్ & ఆపైన | 10నెలలు | 3వపిలుపు |
| 3. | పిరుగుప్పు ఆనకట్టపై యొక్క ఆఫీగినరట్టు రిపేర్లు చేయుట | 74335 | 1859 | డిటో | డిటో | డిటో |
| 4. | పావూరం — రుద్రపాదం రోడ్ పిడ సి. హెచ్. 1188మీటర్ వద్ద ఇట్టి గిపాళ్లను అడ్డంగా పైపు లైన్ కాజవే నిర్మాణము. | 56831 | 1421 | డిటో | 8నెలలు | 2వపిలుపు |
| 5. | పావూరం — రుద్రపాదం రోడ్ 4494 పి వద్ద మసకి పాళ్లకు అడ్డముగా కాజవే నిర్మాణము. | 26073 | 652 | డిటో | డిటో | 1వపిలుపు |

గమనిక: 1. ఏ కారణములను తెలుపకుండా యే టెండరునుగానిలేక అన్నిటెండర్లను గాని త్రోసివేయు హక్కు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారు రిజర్వుచేసుకునియున్నారు. టెండరుఫారములు తేది 23—2—71 నుండి 26—2—71 వరకు (జనరల్ శలవు దినములుమినహా) పైన తెలుపబడిన టెండరు ఖరీదు చెల్లించి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. నెం. 6. కెనాల్ డివిజన్, బళ్లారివారి ఆఫీసునుండి పొందవచ్చును. టెండరు డాకుమెంట్లకు దరఖాస్తులు తేది 22—2—71 లోగా లేక ఆ దినము చేరునట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువద్ద దాఖలు చేయవలెను. ఈ తేదీకి తరువాత దాఖలైన టెండర్లు అందుకోనబడవు.

2. పోస్టు ద్వారా టెండరుఫారములు అందజేయబడునప్పుడు జరిగిన ఆలస్యమునకు యెట్టి బాధ్యత మోపబడదు. ఈ విషయమై యెట్టి ఉత్తరప్రత్యుత్తరములు జరుపబడవు.

3. కంట్రాక్టరుకు సంబంధించిన యితర వివరములను పనిదినములందు ఏవాడైనను, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, నెం. 6, కెనాల్ డివిజన్, బళ్లారి వారి ఆఫీసునందు చూడవచ్చును.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి.డబ్ల్యు.డి. నెం. 6 కెనాల్ డివిజన్, బళ్లారి.

## వైద్యనిపుణుల రాక

**చర్మవ్యాధులు, ఆస్తి, నరముల బలహీనత నిపుణులు**

మా ప్రఖ్యాత సిద్ధ వైద్యులు, Dr. R. V. దాజీ గారు, R. M. P. (Ind S.M.P) క్రింది కేంద్రాలకు ప్రతివారు వస్తు వారు. తామర, కురుపు, తెల్లమచ్చ, మేహపుపుళ్లు, నపుంసకం, అస్థమా, దగ్గు, రొమ్ము కాసం, అరుగుల బలహీనత, ధాతు బలహీనత, జీవితసుఖం లేనివారు వెంటనే మా వైద్యుని సంప్రదించి మందులు పుచ్చుకొనండి.

కార్యక్రమ వివరములు

| ప్రతి నెల | నివాస స్థలం |
|---|---|
| 22 | తాడేపల్లిగూడెం — శాంతి నివాస్, [రైల్వే స్టేషన్ ఎదురుగా] |
| 23 | విజయవాడ—మాదారి కేన్, సామరంగం వాక్ |
| 24 | గుంటూరు — ఉడిపి కృష్ణ భవన్, స్టేషన్‌రోడ్. |
| 25 | చీరాల— జీవన్ లాడ్జి |
| 26 | ఒంగోలు— హొటల్ జలిలన్ మెయిన్‌రోడ్. |
| 27 | నెల్లూరు - శ్రీకోటాలాడ్జి, కె.జి. వీధి |
| 28 | తిరుపతి హొటల్ శ్రీమాన్, [రైల్వే స్టేషన్ దగ్గర] |

సంప్రదించే వేళలు: ఉ. 8 నుండి సా. 4 వరకు

సంప్రదింపునకు ఫీజు రూ. 3—00.

**Karthikeya Vaidya salai,**

PALNI P. O. (Tamil Nadu)

## నెల్లూరు జిల్లా పరిషత్

### టెండరు నోటీసు

1971—72వ సంవత్సరము నెల్లూరు జిల్లాపరిషత్ సెంట్రల్ డ్రగ్ అండ్ మెడికల్ స్టోరుకు కావలసిన [1] అయిస్కాంత మందు దినుసులు [2] స్పెషల్ మరియు మందు దినుసులు [3] కంటోన్మెంటు వస్త్రపులు వగైరా వస్తువులు సరఫరా చేయుటకు సీల్డు టెండరు 1971వ సంవత్సరము మార్చినెల 6వ తేదీ సాయంకాలము 3 గంటల వరకు నెల్లూరు జిల్లా పరిషత్ ఆఫీసులో తీసుకొనబడును. టెండరు ఫారములను నివరములతో పాటు ప్రతి ఒకటికి రూ. 5/—లు చొప్పున వెచ్చించి దగ్గాస్తు పెట్టి, నెల్లూరు జిల్లా పరిషత్ ఆఫీసునుండి, ఆఫీసు పనివేళలు రోజులలో పొందవచ్చును. టెండర్లు సీల్డు కవరులపై "మందు దినుసుల టెండరు" లేక "స్పెషల్ మరియు మలబారు మందు దినుసుల టెండరు" లేక "కంటోన్మెంటు వస్త్రపుల టెండరు" అని వేరువేరుగా వ్రాసి నెల్లూరు జిల్లా పరిషత్, సెక్రటరీ గారి పేర్లితమైన తేదీలోపల సమర్పించవలెను.

సదరు సీల్డు టెండర్లు సెక్రటరీ వారిగాని లేక వారి అనుమతి పొందబడిన వారిగాని తేది 6—3—71 సాయంకాలము 5 గంటలకు తెరువబడును. దరఖాస్తు ఫారముల వెల తిరిగి వాపసు యివ్వబడదు.

(సం) డి. సి హెచ్. వెంకటపతిరాజు, కార్యనిర్వాహక అధికారి, జిల్లాపరిషత్, నెల్లూరు

VIIవ అసిస్టెంట్ సిటీ సివిల్ కోర్టు, మద్రాసు

O. S. No. 2767 of 1970

వాది: ఎన్. కృష్ణన్.

ప్రతివాది: బి. సుబ్బారెడ్డి, నెల్లూరు.

**ప్రతివాదికి నోటీసు**

పై దావా ప్రతివాది కోర్టుకు హాజరగుటకై 25—2—71 తేదీకి వాయిదా వేయబడి యున్నది. ప్రతివాది కోర్టుకు లేనాడు హాజరు కానిచో, ఎక్సుపార్టీగా డిక్రీ చేయబడును.

బి. వెంకటేశ్వరరావు, వాదితరపు అడ్వకేటు.

**SGI**

**ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీసు: స్ట్రిట్ స్ట్రీట్ టవర్స్, 6వ ఫ్లోర్ దినేషవాచార్‌రోడ్, బొంబాయి—1, మద్రాసు / పోర్టు బ్లయర్

**m. v. 'అండమాన్స్'**

పై నౌక మద్రాసు నుండి పోర్టు బ్లయర్‌కు 25 2-71 తేది మ॥ 12 గంటలకు బయలుదేరును.

నౌకలో యెక్కువ ఏర్పాటు 25-2-71వ తేది 9 గం॥కు ప్రారంభమగును.

నౌక రేవు వదలుటకు 48 గంటలు ముందుగా ప్రయాణీకులు తమ టిక్కెట్టు తీసుకోవలెను.

రవాణా వరకులు 22—2—1971 తేది మధ్యాహ్నం 12 గంటలలోగా చేరవేయ వలెనియు, అట్టు చేయనిచో వరకులు రవాణాకు అంగీకరింపబడవనియు గుర్తించు కొన గోరడమైనది.

ఇతర వివరములకు ఏజంట్లను సంప్రదించండి.

ఏజంట్లు:

**కే.పి.వి. పేరీ మహమ్మద్ కాంట్రాక్టర్ & ప్రైవేట్ లిమిటెడ్**

41, లింగిచెట్టి వీధి, మద్రాసు—1.

ఫోన్: 5756 (3 Lines) | తంతి: 'SHIPINDIA'

## సెంట్రల్ పి. డబ్ల్యు. డి.

### విశాఖపట్నం

### నోటీసు

విశాఖపట్నంవద్ద భారత్ హెవీ ప్లేట్ అండ్ వెస్సల్స్ లిమిటెడ్‌కు టవుస్‌షిప్ 1వ దశ నిర్మాణము: సబ్‌హెడ్— ఏడి ఎడకలు గల అస్పత్రి భవనమునం ఇంటర్నల్ వాటర్ సప్లయి, శానిటరీ ఏర్పాట్లతోసహా నిర్మించుటకు (స్టేజి I) టెండర్లు స్వీకరించు గడువు తేది 5 మార్చి 1971 వరకు పొడిగించబడినది.

అంచనా విలువ రు. 227445

ధరావతు రు. 5686

పైన పేర్కొన్న పనికి టెండర్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, వైజాగ్ సెంట్రల్ డివిజన్, సెంట్రల్ పి. డబ్ల్యు. డి. 6—53—4 వాల్తేరు అప్‌లాండ్స్, విశాఖపట్నం—3 నాడు 5 మార్చి 1971 సా. 3 గంటల వరకు స్వీకరించెదరు. వాటిని అదే రోజు సా. 3—30 గంటలకు తెరిచెదరు. టెండరు సెడ్యూళ్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి నుండి లభ్యమగును. పనిరోజులలోనూ 3 మార్చి 1971 సా. 5 గంటల వరకు పొందవచ్చును. ఇతర నిబంధనలలో మార్పులేదు.

## దక్షిణ రైల్వే - గుంతకల్లు డివిజన్

### టెండరు నోటీసు నెం. 1/71

ఈ క్రింద వివరించిన పనులకు డివిజనల్ సూపరింటెండెంట్ / వర్క్స్, దక్షిణ రైల్వే, గుంతకల్లు వారిచే సీలుచేసిన టెండర్లు తేది 10—3—1971 సా. 3 గంటల వరకు అందుకొనబడి, అదే దినము సా. 3—30 గంటలకు తెరువ బడును.

పని వివరము: ఈ క్రింద వివరించిన సెక్షనులలో తేది 1—4—1971 నుండి 31—3—1972వరకు ప్రాగు పడగల 1½" కంటే తక్కువ పరిమాణం గల నునిబోగ్గు బూడిద ఖరీదుకు తీసి, యెత్తుకొని పోవుట.

| పెక్షన్ నెం. | విస్తీర్ణం | ఎస్టిమేటు సొమ్ము. |
|---|---|---|
| 1. | అరక్కోణం [చేరక] నుండి రేణిగుంట [చేరక] వరకు | రు. 1000—00 |
| 2. | రేణిగుంట [చేరక] నుండి గూడూరు [చేరక] వరకు | 1000—00 |
| 3. | రేణిగుంట స్టేషన్ హద్దులు | 3000—00 |
| 4. | రేణిగుంట [చేరక] నుండి సందలూరు [చేరక] వరకు | 1000—00 |
| 5. | సందలూరు స్టేషన్ హద్దులు | 1000—00 |
| 6. | సందలూరు [చేరక] నుండి యెర్రగుంట్ల [చేరి] వరకు | 1000—00 |
| 7. | ఎర్రగుంట్ల [చేరక] నుండి వంగనూరు [చేరక] వరకు | 1000—00 |
| 8. | వంగనూరు [చేరక] నుండి గుంతకల్లు [చేరక] వరకు | 1000—00 |
| 9. | గుంతకల్లు [చేరక] నుండి రాయదూరు [చేరక] వరకు | 1000—00 |
| 10. | రాయదూరు స్టేషన్ హద్దులు | 2000—00 |
| 11. | గుంతకల్లు [చేరక] నుండి దర్మవరం [చేరి] వరకు | 2000—00 |
| 12. | బొమ్మనహుద్రం [చేరి] నుండి తిరుపతిఅర్బన్ [చేరి] వరకు [పాకాల స్టేషన్ హద్దులు మినహా] | 2000—00 |
| 13. | పాకాల స్టేషన్ హద్దులు | 2000—00 |
| 14. | పాకాల [చేరక] నుండి మొలకల చెరువు [చేరి] వరకు | 1000—00 |
| 15. | మొలకలచెరువు [చేరక] నుండి ధర్మవరం [చేరక] వరకు | 1000—00 |
| 16. | గుంతకల్లు స్టేషన్ నరిహద్దులు | 2000—00 |
| 17. | గుంతకల్లు బిజి [చేరక] నుండి హొస్పేట్ బిజి [చేరి] వరకు | 2000—00 |

2. టెండరుఫారముల ఖరీదు [తిరుగు జమరాదు] సెట్టు ఒకటికి రు. 5. దీనిని డివిజనల్ సేమాస్టర్, దక్షిణరైల్వే, గుంతకల్లు లేక సౌత్‌ఇండియా రైల్వే మాక్సిమ్యూషన్ మాస్టర్‌కు గాని చెల్లించి, పొందిన రశీదును, టెండరు ఫారములకై సంబంధిత దరఖాస్తునకు జతపర్చ వలెను. టెండరు పత్రములను రిజిస్టర్డు పోస్టుద్వారా తప్పక పంపబడును గావున, టెండరు డాకుమెంట్లు పోస్టు ద్వారా సంబంధిత వారు, పోస్టు ఖర్చుకి రు 2/— వంతున రిజిస్ట్రేషన్ వగైరా ఛార్జీలకై అదనముగా పంపవలెను.

3. టెండరు ఫారములు తేదీ 9—3—71 సా. 3 గంటలవరకు మాత్రమే జారీ చేయబడును.

4. ఎర్త్‌వర్క్ సొమ్ము డివిజనల్ సేమాస్టర్ దక్షిణ రైల్వే, గుంతకల్లు వారికి చెల్లించ వలసిన అఖరు తేదీ మరియు వేళ 9—3—1971 సా. 3 గంటలు.

డివిజనల్ సూపరింటెండెంట్ (వర్క్స్) గుంతకల్లు.

## కావలెను

ఆంధ్ర మహిళా సభ నర్సింగ్ హోమ్, మద్రాస—28 యందు ఆక్సిలరీ నర్స్ మిడ్‌వైఫులకు తెలుగులో బోధించుటకు ఒక స్టాఫ్ ట్యూటర్ కావలెను. అర్హతలు: బి. ఎస్‌సి నర్సింగ్) లేక స్టాఫ్‌నర్స్, మరియు బోధనానుభవం. దరఖాస్తులను అనసరి శ్రీకటారిగారికి తేది 28—2—71లోగా చేరునట్లు పంపవలెను.

## నెలకు రు 10 వంతున వాయిదాల చెల్లింపు ద్వారా

"స్టాండర్డ్" ఆల్‌పర్పస్ (బిపిన్ మోడల్) ట్రాన్సిస్టర్ టబుల్ స్పీకర్, 3 బ్యాండ్లు, 7 ట్రాన్సిస్టర్ వైట్ లాంప్స్ కలది. వేడి ఆర్డరు పంపండి, ధర రు 300

CAPITAL AGENCIES (AM) Roopnagar, Delhi-7.

## శ్రీ మాచవరంగ్రామపంచాయతి

(అమలాపురం తాలూకా, తూ.గో.జిల్లా)

### టెండరు నోటీసు

మాచవరం గ్రామ పంచాయితీ ఆఫీసులో ఉన్న (1) బుధవారపుసంత, (2) రోజువారీ మార్కెట్టు, (3) పశువుల మార్కెట్టు (4) కబేళాలలోని రుసుములు వసూలు చేసుకుని అనుభవించుటకుగాను 1971—72 సంవత్సరమునకు 27.2.71 వ తేది శనివారం మధ్యాహ్నము 12 గంటల నుండి యీ పంచాయితీ ఆఫీసువద్ద యీ దిగువ సంతకము చేసిన వారిచేగాని లేక వారి అధికారము పొందిన మరియొకరిచేగాని బహిరంగముగా వేలం వేయబడును. పాటలో పాల్గొనదలచినవారు ఈ దిగువ మూడవ కాలములో తెలియజేసిన ధరావత్తులు చెల్లించి పాటలో పాల్గొనవలెను. వేలం షరతులు పగలిరాత ఈ ఆఫీసు పనివేళలందు వచ్చి తెలుసుకొనవలెను.

| నెం. వ. | గుత్త పేరు | పాటకాలమందు చెల్లించవలసిన ధరావతుసొమ్ము |
|---|---|---|
| | | రూ. పై. |
| 1. | రోజువారీ మార్కెట్టు | 200—00 |
| 2. | వారపుసంత | 200—00 |
| 3. | కార్బుస్టాండు (గుడ్డాం పన్ను) | 100—00 |
| 4. | కసేళా | 100—00 |
| 5. | బస్‌స్టాండు, బట్టాస్టాండ్ రిక్షా స్టాండు. | 200—00 |
| 6. | బస్సు స్టాండులో కాఫీ హోటలు. | 200—00 |
| 7. | బస్‌స్టాండులో కిళ్లీఖడ్డీ. | 50—00 |
| 8. | లారీస్టాండు | 100—00 |

(సం) పి శ్రీరామమూర్తి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

## సెంట్రల్ పి. డబ్ల్యు. డి.

### విశాఖపట్నం

### నోటీసు

విశాఖపట్నం వద్ద భారత హెవీ ప్లేట్ అండ్ వెస్సల్స్ లిమిటెడ్‌కు నివాస భవనములు (1వ దశ) నిర్మాణము: సబ్‌హెడ్:— పైపు II క్వార్టర్లు అదనముగా 72 నెంబర్లు పైపు IV క్వార్టర్లు అదనముగా 12 నెంబర్లు— ఇంటర్నల్ వాటర్ సప్లయి, శానిటరీ ఏర్పాట్లతోసహా నిర్మించుటకు. టెండర్లు స్వీకరించు గడువు తేది 5 మార్చి 1971 వరకు పొడిగించబడినది.

అంచనా విలువ:—

| | |
|---|---|
| బిల్డింగ్ వర్కస్ | రు 6,94,593 |
| ఇంటర్నల్ వాటర్ సప్లయి, శానిటరీ ఇన్‌స్టాలేషన్స్ వగైరా | రు. 78,468 |
| ధరావతు | రు. 15,461 |

పై పేర్కొన్న పనులకు టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, వైజాగ్ సెంట్రల్ డివిజన్, సెంట్రల్ పి.డబ్ల్యు.డి. 6—53—4, వాల్తేరు అప్‌లాండ్స్, విశాఖపట్నం—3 వారు 5 మార్చి 1971 తేది సా. 3 గంటల వరకు స్వీకరించి, అదే రోజు సా. 3—30 గంటలకు తెరిచెదరు. టెండరు సెడ్యూళ్లు అన్ని పని రోజులలోనూ 3 మార్చి 1971 సా. 5 గంటల వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారినుండి పొందవచ్చును.

ఇతర నిబంధనలలో మార్పులేదు.

# ఆస్తులు వుండటంలో వ్యత్యాసాలు తొలగింపు

## తణుకు ప్రాంతంలో ముఖ్యమంత్రి ప్రచారం

తణుకు, ఫిబ్రవరి 21 : తణుకు కాలేజీ గ్రౌండ్స్‌లో శ్రీ అల్లూరి బాపిరాజు అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ దేశంలో మొదటిసారి పద్నాలుగు ఎన్నికల్లో అట్టడుగు ప్రజల జీవనప్రమాణం పెరుగుపరచడానికి పంచుతులో ఆస్తుల్లో ఉన్న వ్యత్యాసాలను తగ్గించడానికి ప్రధాని, కొత్త కాంగ్రెసును ఒక నవ దృఢత్వంతో, కొత్త చైతన్యంతో ముందుకు నడుపుతోంది. ఇదే కొత్త కాంగ్రెసు ముఖ్యోద్దేశం. ముఖ్యమంత్రి ఇంకా ఇలా చెప్పారు: గత 20 ఏండ్లలో జరిగిన ఎన్నికలలో 520 గల పార్లమెంటులో నాటాటికి కాంగ్రెసు బలం క్షీణించి 280కి దిగజారింది. దీనిపైన ఆలోచన చేశాను. మనం ప్రజల ముందుంచిన కార్యక్రమాలు మాటల్లో తప్ప చేతల్లో చెయ్యలేదని ఈ దురవస్థ వచ్చిందనీ, దశసూత్ర ప్రణాళికను అమలుపర్చకపోతే దేశంలో విప్లవం తప్పదనీ, దాన్ని అమలు పరుస్తామన్నందువల్లనే బ్యాంకులు, రాజభరణాల రద్దు చేసినందు వల్లనే పిండికేటు స్వతంత్ర, జనసంఘం, సోషలిస్టు కూటమిగా ఏర్పడి మమిష్టి కాంగ్రెసులో అనామాదిగ చినవానినే ఉల్లంఘించడం శోచనీయమన్నారు. జనసంఘం అంటే జనం లేని పార్టీ అని మీకు తెలుసు. సంయుక్త సోషలిస్టు ఇదొక్క ఇదికూడా మహారాష్ట్రంలో లేదు. నేడు ప్రజల ఉద్ధరణకు చిన్న చర్యల్ని తీసుకుంటే డిక్టేటరనీ, నియంతనీ ఏవేవో అంటున్నారు. డిక్టేటర్‌షిప్‌లో ఎన్నికలు ఉండవుగదా! రాజేశ్వరరావు, ఇందిర విధానాలు మంచివేనని ఆమెకు పెజారిటీ రాకూడదంటారు. ఒకే పార్టీపరం. మూర్తి రాజు గట్టిగా చెప్తే నీరసమాడనే వెంకటనారాయణ తగ్గుతాడని నా నమ్మకం. వారికి డబ్బిచ్చి, కార్లిచ్చినవారు ఈ ఊళ్లో ఉన్నారు. పాపం అతను అనవసరముగా ఇందులో పడ్డాడు. పురోగమన పథంలో ఇందిర ప్రయాణం చేసి సాంఘిక న్యాయం సామ్యవాద జీవన పద్ధతి పెరుగుపర్చడం. శాంతియుతంగాను చట్టబద్ధంగాను మార్పులు తేవడానికి కంకణం కట్టుకున్న ఇందిర కాంగ్రెసుని బలపరచి శ్రీ కోమ్మారెడ్డిని గెలిపించమని ముఖ్యమంత్రి ప్రసంగాన్ని ముగించారు.

శ్రీయుతులు గన్నమని నారాయణమూర్తి ఎం. ఎల్. ఏ. చిట్టూరి సుబ్బారావుచౌదరి ఎం. ఎల్. ఏ., చింతలపాటి వరప్రసాద మూర్తిరాజు ఎం. ఎల్. ఏ. కొమ్మారెడ్డి సూర్యనారాయణ ప్రభృతులు ప్రసంగించారు. అనంతరం బుర్రకథ జరిగింది. సభానంతరము తణుకు పంచాయితీలో కొత్తగా ఏర్పాటుచేసిన సైడ్ బ్రడ్‌కాస్టింగ్ కు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. అనంతరము ఉండ్రాజవరంలో ముఖ్యమంత్రి గౌరవార్థం శ్రీ గన్నమని నారాయణమూర్తి విందు చేశారు.

### రేలంగి

ఉదయం రేలంగి హైస్కూలు ఆవరణలో ముఖ్యమంత్రి ప్రభృతులకు ఘనమైన స్వాగతం లభించింది. శ్రీ కలిదిండి సత్యనారాయణరాజు పెద్దలను పరిచయం చేశారు. నర్సాపురం పార్లమెంటు కొత్త కాంగ్రెసు అభ్యర్థి శ్రీ మంతెన తిమ్మరాజు తాను రేలంగి హైస్కూలు నిర్మాణానికి త్వరలో ఇది కళాశాలగా రూపొందాలనీ, ముఖ్యమంత్రి తనమీద పుష్కల అభిమానం చేతనే తాను ఈ పోటీకి నిలబడ్డానని మీరంతా బలపరచాలని కోరారు.

ముఖ్యమంత్రిమాట్లాడుతూ దేశంలో శాంతియుత మార్గంలో ప్రగతిసాధించాలనీ మానవ మార్గం కొత్త కాంగ్రెసుది. దేశం హింసాయుతమైన బెంగాలీ మార్గంలో నడవాలా లేక శాంతియుతమైన ఇందిరగాంధి వాయకత్వాన గల కొత్త కాంగ్రెసు వైపు నడవాలా? ఆలోచించి వోటు వెయ్యండి. ఎం. టి. రాజు అనుభవజ్ఞుడు. వీరి అనుభవం రాష్ట్రానికి చాలా ప్రయోజనం కలిగిస్తుంది. సమర్థుడు వీరిని గెలిచి ఇందిరమ్మను బలపర్చండి అన్నారు. బాణసంచాతోను ఎడ్ల జతలతోను ఊరేగింపు జరిపారు.

### అత్తిలి

అనంతరం అత్తిలి సినిమా హాల్లో జరిగిన బహిరంగసభకు శ్రీ అల్లూరి బాపిరాజు అధ్యక్షతవహించారు. పలు సంస్థల నాయకులకు పూలమాలలు సమర్పించారు. బాణసంచా కాల్చారు. అభ్యర్థి రాజు మాట్లాడుతూ అత్తిలి నాణ్యతలోను, వ్యవసాయంలోను కూడలి గ్రామమనీ, ఇక్కడి బెల్లం పర్కులు అనకాపల్లి పర్కులవలె దూరదృష్టి లేని కారణంచేత నేయ్యుటాట్టు భారానికి గురైనారనీ, పిరిపైన గల ఈ భారాన్ని తగ్గించాల్సినదిగా ముఖ్యమంత్రిని కోరుతున్నానన్నారు. బ్రహ్మానందరెడ్డిగారికి నాపైన అభిమానం. వారి బాటలో ఇందిరాగాంధి మార్గంలో నడుస్తానని మాట ఇస్తున్నాను. ముఖ్యమంత్రి 14 మాసాలు అధికారంలో ఉండవచ్చు. అయినా దేశ సమస్యలన్నిటిని ప్రజల అభిమతము తీసుకోవడానికి మీ ముందుకు వచ్చాము. నేడు ప్రజల కోసం బ్యాంకుల జాతీయం రాజభరణాలు రద్దు వగయిరాలు చేపట్టింది. మీ మద్దతు నాటి కున్నదో జేబో మీరు ఇప్పుడు చెప్పాలి. రాజకీయాల్లో ఫైనల్ తుది తీర్పు ఇచ్చేది ప్రజలు. 28 కోట్ల వోటర్లున్నారు. ఇందిరాగాంధి మార్గం తప్ప మరొక మార్గం దేశానికి లేదు. దేశంలోని అట్టడుగు వర్గాలను తృప్తి పరచి ముందుకు సాగాలి. కొందరు వ్యక్తి రేకులు కొంత అసభ్యంగా అరుపులు వేస్తున్నారు. ప్రజాస్వామ్యానికి హెూరి విపత్తు వచ్చిందంటున్నారు. సమాజంలో సాంఘిక న్యాయం కలుగజేసినప్పుడే ఇది సుస్థిరమవుతుంది. హింసామార్గంతోగాక సామ్యమార్గములో ఇది సాధ్యమే. సంఘంలో తారతమ్యాలు తగ్గాలి. దేశ వ్యవహారాలు పార్లమెంటులో నిర్ణయించాలి. రాజభరణాలు 1 వోటు వేడాతో పోడిపోవడం మీకు తెలుసు. అధికార వ్యామోహం ఇందిరకున్నదంటున్నారు. మరి పిలిచినుకు వస్తున్నారు? అని అడుగుతున్నాను వీరికి ఇందిరను దింపాలి. తర్వాత వారేం చేస్తారు చెప్పమంటున్నాను. ఇక్కడ మార్క్సిస్టు అభ్యర్థి ఉన్నప్పుడు, బెంగాల్లో చూస్తున్నారుగదా ఎన్ని హత్యలు ఎంత హింసాకాండ జరుగుతున్నదో, కేరళలో అగ్రతాంబూలం ఆంధ్రకు రావాలి. ఎక్కువ మెజారిటీతో. ఎక్కువ సీట్లలో కొత్త కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించి దేశం ప్రగతి పథంలో నడపడానికి తోడ్పడండి అన్నారు. లెక్కింపు వర్కులకు మరికొంత సమయం ఉనికకు ప్రయత్నిస్తాము.

### మార్టేరు

మార్టేరు హైస్కూలు ఆవరణలో 11 గంటలకు కొత్త కాంగ్రెసు ఎన్నికల సభ జరిగింది. రాంగ్‌బెల్ కొట్టి పిల్లలతో సభా స్థలం నింపారు. అభ్యర్థి తిమ్మరాజు తనకు బలపరచమని అభ్యర్థించారు. శ్రీ మూర్తిరాజు మాట్లాడుతూ ఈ ఎన్నికలు పిల్లల కోసం జరుగుతున్నవి. పెద్దవాళ్ళ వలిగా లేరు. పిల్లల అభివృద్ధి కొరకు ఇందిరాగాంధి ఎన్నికలు జరిపిస్తోంది. ఇది చాలా పురాతన హైస్కూలు అన్నారు.

శ్రీ మల్లిడి రామారెడ్డి మాట్లాడుతూ ఎం. టి. రాజును కోటీశ్వరుడని, ఇతను ఇందిరాగాంధిని నమర్థిస్తాడా అని అడుగుతున్నారు. ఈయన మాటకు కట్టుబడే మనిషి. భీమవరంతాబూకాలో వారి ఆస్తులు దస్తావేజులు తెచ్చుకోమని రాసిస్తామని రైతులకు చెప్పినట్లు తెలిసింది. వారు చా

# ప్రభుత్వంతో చర్చలకు కేరళ ఉద్యోగుల నిర్ణయం

## ఒప్పందానికి రావడానికి సంసిద్ధత

త్రివేంద్రం, ఫిబ్రవరి 21: కేరళలో సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు నిన్న రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రతింపులకు నిర్ణయించుకున్నారు. ప్రభుత్వంలో సంప్రదించి తద్వారా లక్ష్యమైనపూర్తి ప్రయోజనాన్ని పొందాలని ఒక పరిష్కార మార్గానికి రావాలని లూనా ఉద్యోగులు నిర్ణయించుకున్నారు.

అయితే ఒప్పందం కోసం సంప్రతింపులు జరుగుతున్నప్పుడు కూడా సమ్మె సాగించాలని, సమ్మెచేస్తున్న ఉద్యోగ సంఘాల వారు నిర్ణయించారు. నిన్నటికి లూనా సమ్మెకొనసాగుతూవుండి 11వ రోజు.

సంయుక్త కార్యాచరణ సంఘానికి 5గురు కన్వీనర్లున్నారు. ఈ బృందానికి శేఖరన్‌గా ప్రభుత్వంతో సంప్రతింపులు చేసి ఒక ఒప్పందం కుదుర్చుకునే అవకాశం యివ్వబడ్డది.

సంప్రతింపులకు పిలుపునివ్వడం నిర్ణయాన్నిబట్టి సమ్మె త్వరగావిరమింపబడుతుందని ఆశ తలెత్తింది.

సమ్మెలో పాల్గొంటున్న లేదా సమ్మెతో సంబంధంవున్న ఉద్యోగుల సంఖ్య మీరాలు వుర లక్షలు. ఉద్యోగులు ప్రభుత్వం వెంటనే తమకు కేంద్రంలోలాగే సమంగా లాభాలకు సూత్రం యివ్వాలని కోరుతున్నారు. ఈ విధంగా చేసినట్లయితే రాష్ట్ర ప్రభుత్వానికి 9 కోట్ల రూపాయలు అదనపు వ్యయం అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం 4 కోట్ల రూపాయలదాకా వీరికి సహాయం రూపేణా ఖర్చు చేయటానికి సంసిద్ధత చూపింది. ఎట్టి పరిస్థితులలోను 5 కోట్ల రూపాయలకు మించి భరించలేనని కూడా రాష్ట్ర ప్రభుత్వం సూచించింది.

—:o:—

## సమిష్టి కుటుంబాలు విడిపోవాలా?

### ప్రజాసమితి నాయకులకు మంత్రి సంజీవరెడ్డి ప్రశ్న

నిజామాబాద్, ఫిబ్రవరి 21: ఆంధ్రప్రదేశ్ విడిపోతే తెలంగాణాలోని దారిద్ర్యం పోతుందని ప్రజాసమితి నాయకులు చెబుతున్నారు. ఆ ప్రకారమైతే భారతీయులైన మన సంస్కృతి మూల స్థంభాలయిన సమిష్టి కుటుంబాలు కూడా విడిపోవాలనే వారు కోరుతున్నారా? ఇక భార్యాభర్తలు కూడా విడిపోవాలి అనవచ్చా? అని రాష్ట్ర కార్మిక శాఖామంత్రి శ్రీ జి. సంజీవరెడ్డి తెలంగాణా ప్రజాసమితి నాయకులు చేస్తున్న విభజన ప్రచారాన్ని హేళనచేస్తూ మాట్లాడారు. పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ చక్రధరరావు సమావేశానికి అధ్యక్షత వహించారు.

వర్షాలుగు స్థానాలు తమ కిస్తే శ్రీమతి ఇందిరాగాంధీతో బేరమాడడానికి మెరుగు స్థితిలోవుందని డాక్టర్ చెన్నారెడ్డి చేస్తున్న వాదాన్ని కూడా మంత్రి శ్రీ సంజీవరెడ్డి పరాభూతం చేశారు. 41 స్థానాలలో 27 స్థానాలుగల వారికి బేరంచేసే తాహతు వుంటుందా అంతకు తక్కువగల వారికి వుంటుందా అని కూడా ఆలోచించుకోవాలని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత తెలంగాణా నిధులతో అభివృద్ధి చెందినదనీ, సమైక్య రాష్ట్రంలోనే సంపద వున్నదని చెప్పారు. కొత్త కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎం. రామగోపాలరెడ్డిని నిజామాబాద్ వియోజకవర్గంనుంచి నెగ్గించాలని కోరారు. శ్రీ పెండెం వాసుదేవ్ అధ్యక్షతన జరిగిన మరో బహిరంగ సభలో కూడా మంత్రి ప్రసంగించారు.

—:o:—

## బెంగాలో ఎన్నికలు

### సంబూరిదాద్ వివరణ

బెంగుళూరు, ఫిబ్రవరి 21: పైన్యాన్ని ఉపసంహరించుకుని కేంద్ర ప్రభుత్వం ఉద్యోగం కలుగచేసుకోకుండా ఉంటే పశ్చిమ బెంగాల్‌లో స్వేచ్ఛావాతావరణంలో విస్పష్టికంగా ఎన్నికలు జరుగ వచ్చునని మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఇ ఎం ఎస్ నంబూద్రిపాడ్ పేర్కొన్నారు.

రాష్ట్రంలో హింసాకాండను ప్రభుత్వం త్వరగానే అరికట్టవచ్చు నన్నారు. పోలీసులు కాంగ్రెసుయేతరులతో సంఘ విద్రోహ శక్తులను పక్షపాతులని పేర్కొంటున్నారు. పక్షపాతులుకూడా సంఘ విద్రోహ శక్తులలో చేరకపోలేదని ఆయన ప్రజల విశేషరుల గోష్ఠిలో అన్నారు.

—:o:—

## హేమంత బసు హత్యపై నివేదిక

కలకత్తా, ఫిబ్రవరి 21: శ్రీ హేమంత బసు హత్యపై పశ్చిమబెంగాల్ ప్రభుత్వం కేంద్రానికి నివేదిక పంపేందు హోంశాఖ కార్యదర్శి బి. ఆర్. గుప్తా ప్రకటించారు.

—:o:—

రంగూన్, ఫిబ్రవరి 21: రంగూన్ శివార్లలో జరిగిన ఒక అగ్నిప్రమాదంలో నిన్న ఒక పసిపాప సహా 10 మంది దుర్మరణం పాలైనారు. 9 ఇండ్లు పరటరాపు ప్రతిపదాయి.

## జాతీయ సాంకేతిక అభివృద్ధి మండలి

### వి. కె. ఆర్. వి. రావు సూచన

మద్రాసు, ఫిబ్రవరి 21: సాంకేతికసంస్థలలోను, పరిశోధనసంస్థలలోనుగల నిపుణులు ప్రతిభను పారిశ్రామికరంగంలోనినియోగించుకొనడానికిపిలుగాజాతీయసాంకేతికవిజ్ఞానాభివృద్ధిమండలిని స్థాపించాలని కేంద్ర విద్యాభివృద్ధి మండలిని స్థాపించాలని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు నిన్న ఇక్కడ సూచించారు.

మద్రాసు సాంకేతిక విద్యాసంస్థ స్వర్ణోత్సవంలో డాక్టర్ రావు ప్రసంగిస్తూ, సమీకరణాలు, నిర్మాణం, ఉత్పత్తివంటి అంశాలలో శాస్త్ర సాంకేతిక నిపుణులను సమీకరించి తద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని పారిశ్రామిక సంస్థలకు అభివృద్ధిచేయటం తాను సూచించిన కొత్త పరిస్థితి కృషి చేయాలని చెప్పారు.

స్వల్ప వ్యవధిలో స్వతంత్రపై అధారపడే విధంగా దేశసాంకేతిక విధానాన్ని రూపొందించాలని ఆయన అన్నారు.

పరిశోధనల రంగానికి సాలీనా 168 కోట్ల రూపాయలు ఖర్చు అవుతున్నదని ప్రైవేటు రంగంలోని పరిశ్రమలు ఇందు నిమిత్తం సాలీనా 12 కోట్లు మాత్రమే ఖర్చుచేస్తున్నవని ఇది చాలదని డాక్టర్ రావు పేర్కొన్నారు.

# శాంతిభద్రతలు రక్షించలేని ప్రధాని రాజీనామా చేయాలి

## బెంగాల్ పి.ఎ.పి. నాయకుడు సమరగుహ సూచన: బసు హత్యకు సంతాపం

కలకత్తా, ఫిబ్రవరి 21: "పశ్చిమబెంగాల్‌లో శాంతి భద్రతలను పునరుద్ధరించడంలో ఘోరంగా విఫలమైనందుకు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి తన పదవికి రాజీనామా చేయాలని ప్రజాసోషలిస్టు పార్టీ రాష్ట్ర విభాగం కార్యదర్శి ప్రొఫెసర్ సమర్‌గుహ నిన్న సూచించారు.

పార్వర్డ్‌బ్లాక్ అధ్యక్షుడు శ్రీ హేమంత కుమార్‌బసు దారుణహత్యపట్ల దిగ్భ్రాంతి వ్యక్తంచేస్తూ ప్రొఫెసర్ గుహ ఒక ప్రకటన జారీ చేశారు. "రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొనివున్న దవుర్జన్యపూరిత భయానక వాతావరణంలో మధ్యంతర ఎన్నికలు నిర్వహించినట్లయితే, రక్తపాతానికి దారితీస్తుందనీ అందువల్ల రాష్ట్రంలో అత్యవసర పరిస్థితి ప్రకటించవలసిందనీ ప్రధానమంత్రికి మేము పదే పదే హెచ్చరిక చేశాము. హోమ్ మంత్రిగాకూడా వ్యవహరిస్తున్న ప్రధాన మంత్రి శాంతి భద్రతల పునరుద్ధరణ అనే విధినిర్వహణలో ఘోరంగా విఫలమైనందున ఆమె తక్షణం రాజీనామాచేయాలి అని ఆయన తమ ప్రకటనలో పేర్కొన్నారు.

### నిజలింగప్ప విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: పార్వర్డ్‌బ్లాక్ నాయకుడు శ్రీ హేమంతకుమార్‌బసు నిన్న కలకత్తాలో దారుణంగా హత్య గావించబడినందుకు సంస్థా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప ప్రభుత్వాన్ని గర్హించారు.

"పశ్చిమబెంగాల్‌లో పరిస్థితి అదుపు చేసే సామర్థ్యం ప్రభుత్వానికి ఎంతమాత్రం లేదని దీనినిబట్టి స్పష్టమవుతోంది. అభ్యర్థులు చంపబడటం మామూలు విషయంగా ప్రభుత్వం భావిస్తున్నట్లు కనిపిస్తోంది.

శ్రీ బసుకు జోహార్లర్పిస్తూ శ్రీ నిజలింగప్ప ఇలా అన్నారు: "ఆయన దేశానికి ఎంతో సేవచేసిన వృద్ధనాయకుడు వృద్ధాప్యంలోకూడా అభ్యర్థిగా నిలబడి ఆయన దేశసేవ చేయాలనుకున్నారు. శ్రీ బసు, నేతాజీసుభాస్‌బోస్‌కు సహచరుడు, స్వాతంత్ర్య యోధుడుగా జైలుకు వెళ్ళారు.

### అతుల్యఘోష్ సంతాపం

సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ అతుల్య ఘోష్, శ్రీ బసు హత్యను గర్హిస్తూ, ఇది జాతికి కలిగిన ఉపద్రవమే కాక, వ్యక్తిగతంగా తనకు కలగిన నష్టమని అన్నారు.

అగ్రశ్రేణికి చెందిన స్వాతంత్ర్య యోధులలో ఒకరైన శ్రీ బసు ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేసినవారు. అడుగు సహించిన బాధలను, చేసిన త్యాగాలను దేశం జ్ఞాపకం ఉంచుకుంటుంది. ఈ సాక్షాత్కరించిన భావాలను. ఆయన మిత్రులకు బంధువులకు ప్రజలతోపాటు నేనుకూడా ఆయన పట్ల నా గౌరవభావాన్ని తెలుపుతున్నాను అని కూడా శ్రీ అతుల్యఘోష్ తమ ప్రకటనలో తెల్పారు.

### ప్రధాని దిగ్భ్రాంతి

జబల్‌పూర్, ఫిబ్రవరి 21: శ్రీ హేమంత కుమార్‌బసు హత్యపట్ల ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

"ప్రజలను భయకంపితులనుచేసి, ఎన్నికల కార్యక్రమాన్ని తారుమారుచేసే లక్ష్యంతో ప్రజాస్వామ్యం శత్రువులు పశ్చిమబెంగాల్‌లో జరిపిన పనులివి అనవచ్చు.

# బెంగాల్‌లో ఎన్నికల నిర్వహణ గూర్చి రాష్ట్రప్రభుత్వపునరాలోచన

## బసు హత్యను పురస్కరించుకుని శాంతి భద్రతల పరిస్థితిపై అధికారుల సమీక్ష

కలకత్తా, ఫిబ్రవరి 21: నిన్న రాత్రి రాజభవన్‌లో గవర్నరు శ్రీ ఎస్. ఎస్. ధావన్ సమక్షాన జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో నిర్ణీత కార్యక్రమాను సారం పశ్చిమబెంగాలులో ఎన్నికలు నిర్వహించవచ్చునా అన్న విషయమై "పునరాలోచన జరిగినట్లు" తెలిసింది.

శ్రీ హేమంతకుమార్‌బసు హత్యను పురస్కరించుకుని రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షించేందుకు గవర్నరు సమక్షాన ఏర్పాటుచేసిన ఈ సమావేశానికి, రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. పి. సేన్‌గుప్తా, ఆంతరంగిక వ్యవహారాలశాఖ కార్యదర్శి శ్రీ బి. ఆర్. గుప్తా, పోలీసు ఉన్నతాధికారులు, తదితర అధికారులు హాజరయ్యారు.

సమావేశానంతరము అధికారులు ఎలాంటి వివరాలు తెలుపకపోయినా, నిర్ణీత కార్యక్రమానుసారం నూట్ల 10వ తేదీన రాష్ట్రమంతటా ఎన్నికలు నిర్వహించే విషయాన్ని యానాటి అధికారులు పునః పరిశీలించినట్లు సూచనలు వచ్చాయి.

ఎన్నికలు జరపాలా అక్కరలేదా అనే విషయాన్ని తుది నిర్ణయం చేయవలసింది ఎన్నికల సంఘం మాత్రమే అని అధికారులు పత్రికా విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఏది ఏమయినా సమావేశం తాను చేయదలచిన సిఫారసును ఏదయినా రూపొందించుకుని ఉంటే— అ పనిచేసినట్లే, కనిపిస్తోంది— దానిని ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయానికి అందజేస్తుంది.

# ఈ 22న బెంగాల్ బంద్

కలకత్తా, ఫిబ్రవరి 21: శ్రీ హేమంతకుమార్‌బసు దారుణ హత్య పట్ల "ప్రజల నిరసన వ్యక్తం చేసేందుకు ఫిబ్రవరి 22వ తేదీనబెంగాల్‌బంద్ పాటించాలని సి. పి. ఐ. నాయకత్వంలోని వామ పక్షాల ప్రజాస్వామిక సంఘటన, సంయుక్త సోషలిస్టు పార్టీ నిన్న పిలుపు ఇచ్చాయి.

ఈ ఏడు పార్టీల సంఘటన, ఎస్. ఎస్. పి.ల నాయకులు సంయుక్త సమావేశం జరిపిన అనంతరం ఒక ప్రకటన చేస్తూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా బలిత ప్రజల స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన ప్రముఖ నాయకుడు శ్రీ బసుహత్యపట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

ఈ ప్రకటనపై డా: రనన్‌సేన్ (పి. పి. ఐ.), శ్రీ అశోక్‌ఘోష్(ఫార్వర్డ్‌బ్లాక్), శ్రీ బిమన్‌మిత్రా (ఎస్. ఎస్. పి.), శ్రీ నిహార్ ముఖర్జీ (ఎస్. యు. సి.), శ్రీ బరదాముకుట్ మజీ (బోల్షివిక్ పార్టీ), శ్రీ అనాదిదాస్ (ఆర్. సి. పి. ఐ.), శ్రీ సుధాంశుభట్టాచార్య (తిరుగుబాటు పి. ఎస్. పి.), శ్రీ దేవ ప్రకాశరాయ్ (గూర్కాలీగ్)సంతకాలు చేశారు.

# ఎన్నికల వాయిదాకై ప్రధాని ఆలోచన

## భారతీయ యువజన కాంగ్రెసు ఆందోళన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: ఎట్టి పరిస్థితులలోనూ మధ్యంతర ఎన్నికలను వాయిదా వేయబోమని నోరు విప్పి ఒక ప్రకటన చేయవలసిందిగా భారత యువజన కాంగ్రెసు ప్రధానికి విజ్ఞప్తి చేసింది.

ఇటువంటి పరిస్థితి ఏర్పడుతుందేమోనని ముందు జాగ్రత్తకై ఫిబ్రవరి 21వ తేదీన అత్యవసర దినం జరుపవలసిందిగా యువజనులకు యువజన కాంగ్రెస్ విజ్ఞప్తి చేసింది.

కొత్త కాంగ్రెసు పార్టికి విజయావకాశాలు సన్నగిల్లినట్లు శ్రీమతి గాంధికి అనిపిస్తే జాలియ. అత్యవసర పరిస్థితి ప్రకటించి మధ్యంతర ఎన్నికలను వాయిదా వేయవలసింది అవిడ రాష్ట్రపతికి సలహా ఇవ్వగలదని కొన్ని వర్గాలలో కనబడుతున్న భయాన్ని చూచి తమ సంస్థ ఎక్కువగా ఆందోళన చెందుతున్నదని యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వైరెస్ ప్రతాప్ మొన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రధానికి ఆవిడ పార్టీకి అనుకూలంగా వుండటం కోసరం ఇలా ఎన్నికల వాయిదా పడితే ఆరోజు దేశానికి ఎంతో దుర్దినం కాగలదు. తద్వారా ప్రధాని నియంతగా వ్యవహరించటానికి దారితీసే పరిస్థితి ఏర్పడుతుంది అని తమ ప్రకటనలో ఆయన అన్నారు.

# కొత్త కాంగ్రెసుకు 160 స్థానాలు

## స్వతంత్రపార్టీ నాయకులు దండేకర్ ఆందోళన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: కొత్త కాంగ్రెసుకు మధ్యంతర ఎన్నికలలో 160 స్థానాలు అటు యిటు రాగలవని స్వతంత్రపార్టీ ఉపాధ్యక్షులు శ్రీ దండేకర్ అన్నారు.

తమ పార్టీ తతిమ్మా మూడు పార్టీలు కలిసి యేర్పాటు చేసిన ప్రంటుకు 220 స్థానాలకు 20 స్థానాలు అటు యిటు రావచ్చునని కూడా ఆయన అంచనా కట్టారు. మొత్తంమీద రెండువర్గాలకు పూర్తి మెజారిటీ రాదు అని ఆయన అభిప్రాయ పడ్డారు.

దుర్గాపూర్, ఫిబ్రవరి 21: దుర్గాపూర్ ఉక్కు కర్మాగారంలో కోక్ విభాగంలోని కార్మికులు హఠాత్తుగా సమ్మె చేయడం వల్ల యీ విభాగాలలో మొన్న పని నిలిచిపోయింది.

# ఎన్నికలదృష్ట్యా లైసెన్సుల మంజూరు: ఆరోపణలను కేంద్రమంత్రి ఖండన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: విదేశ వాణిజ్య శాఖ మరీ ఎక్కువగా ఇటీవల కాలంలో లైసెన్సులు ఇచ్చివేసింది అన్న ఆరోపణ కేవలం రాజకీయ ప్రయోజనాల దృష్టిలో చేసిందని, దానికి ఎటువంటి ఆధారం లేదు అని శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నిన్న ప్రకటించారు.

స్థూలంగా గత రెండు వూసాలలోను విదేశ వాణిజ్యశాఖ ద్వారా అప్పజెప్పిన లైసెన్సుల సంఖ్య తగ్గినట్లుగా పట్టింది. ఎన్నికల ప్రచారంతో ముడిపడి ఎటువంటి లైసెన్సు మంజూరు చేయటం జరుగలేదు అని ఆయన వివరించారు.

అధ్యాప్సు లైసెన్సుల మంజూరు చేసే విషయంలో వచ్చిన ఆరోపణలుకూడా అసత్యం అని ఆయన అన్నారు. అధ్యాప్సు లైసెన్సుల జారీ చేయటం అనేది మామూలు సంప్రదాయమే. సంప్రదాయ విరుద్ధంగా ఎటువంటి అవకతవకలు జరుగలేదు అని శ్రీ ఎల్. ఎన్. మిశ్రా చెప్పారు.

తమ మంత్రిత్వ శాఖపై ఎన్నికల సభలో ప్రతిపక్షాలు చేసిన ఆరోపణలకు సమాధానంగా శ్రీ మిశ్రా పై విధంగా వివరించారు.

లూడియానా కంపెనీకి 5 కోట్ల రూపాయల విలువయిన లైసెన్సు ఉన్ని దుస్తులకై ముడిసరుకులకు సంబంధించి ఇవ్వబడిన దన్న ఆరోపణలు సత్యదూరాలని ఆయన ఖండించారు. పూలు దిగుమతులన్నీకూడా 1967 నవంబర్ నుంచి ప్రభుత్వ వాణిజ్య సంస్థ ద్వారానే జరుగుతున్నవని అని మంత్రి వివరించారు.

### శ్రీ దండేకర్ ఆరోపణ

స్వతంత్రపార్టి నాయకులు శ్రీ ఎం. ఎన్. దండేకర్ నిన్న ఇక్కడ ఒక పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ఆరు నెలల స్వల్ప కాలంలోను ప్రభుత్వం విపరీతంగా లైసెన్సులు మంజూరు చేసిందని తిరిగి ఆరోపించారు.

ప్రభుత్వం పారిశ్రామిక సంఘాలనుంచి కంపెనీలనుంచి పెద్ద మొత్తాలు వసూలు చేసి వృద్ధనటానికి విరుద్ధంగా పత్రికలవారికి బెంగాలు విల్లు యువజనులు వారిచేసిన ఒక పత్రం యొక్క కాపీలను పంచిపెట్టారు. ఆ పత్రంలో పత్రికల మిల్లుల సంపాదించారు మిల్లులవారికి ప్రభుత్వం ఒక లక్షబస్తాల అమెరికన్ పత్తి కేటాయించ సంకల్పించినట్లు తెలియజేసి, అట్టి పత్తి కావాల్సిన వారు ఒక్కో బేలుకి 10 రూపాయలు ప్రీమియం కట్టాలి అని సూచించారు అని తెలియజేశారు.

అయితే అసలు రహస్యం బయటపడినందువల్ల యీ వ్యవహారం విఫలమైంది అని ఆయన అన్నారు.

# కూరలవేస్త్రీలపై అత్యాచారం చేసిన పోలీసులపై కేసు

## గుంటూరులో సంఘటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, ఫిబ్రవరి 21 ఇక్కడి బ్రాడీపేటమార్కెట్‌లోకూరగాయలమ్మేఇద్దరు స్త్రీలపైన ఒక కమీషన్ ఏజెంటుపైన అత్యాచారం జరిపారన్న నేరంపై స్థానిక అరండల్‌పేట పోలీసుస్టేషన్‌కు చెందిన ముగ్గురుకానిస్టేబుల్స్‌పై కేసు నమోదుచేయబడింది.

దర్యాప్తు జరుగుతోంది. పోలీసుల చర్యకు నిరసనగా ఈనేపథ్యంలో బ్రాడీపేట కూరగాయల మార్కెట్ మూసివేశారు.


## కావలెను

వెంటనే ఉద్యోగములో చేరుటకు

ఈ క్రింది యంత్రములపై పని చేయుటలో అనుభవంగల మెషినిస్టులు కావలెను.

* స్లాటింగ్ మెషిన్ * డ్రిల్లింగ్ మెషిన్
* షేపింగ్ మెషిన్

దరఖాస్తులను పంపవలసిన చిరునామా:

ది కే. సి పి. లిమిటెడ్

పి. బి. నెం. 2278, మద్రాసు—19.

## ఇండో-నిప్పన్ ప్రిసెషన్ బేరింగ్స్ లిమిటెడ్ వెల్ ఫేర్ ఆఫీసరు కావలెను

దరఖాస్తుదారులు ఇండియన్ లేక పారిన్ యూనివర్సిటీల నుండి ఆర్ట్సు/సైన్సు/కామర్సు/లేక లా డిగ్రీ పొందియుంటూ ఆంధ్రప్రదేశ్ ప్రాక్టిస్ విజయధనలు ఆమోదించిన సోషియల్ సైన్సెస్‌నందు పోస్టు గ్రాడ్యుయేటు డిప్లొమా పొంది యుండవలెను. ఇదే హోదాలో ఒక పెద్ద పారిశ్రామిక సంస్థయందు మూడు యేండ్లకు తక్కువగాని కాలము ఫ్యాక్టరీ ఆక్టు, ఇన్సెంటివ్ ఆక్టు, మరియు యితర లేబర్ చట్టములను అనుసరించి జరుపుచూ పనిచేసి యుండవలెను. దరఖాస్తుదారులు తెలుగు మరియు హిందీయందు తగిన పరిచయం వుండవలెను. కాంటీను, కో ఆపరేటివ్ స్టోర్సు, మరియు యితర విధములైన సంక్షేమ కార్యక్రమములను నిర్వహించుటలో సామర్థ్యము వుండవలెను.

వయస్సు: 35 యేండ్లకు మించి యుండరాదు.

జీత బత్తెములు: ఎన్నుకొనబడిన అభ్యర్థికి జీతము రు. 325—20—425—25—600 స్కేలునందు యివ్వబడును. మరియు ఇవ్వవలసిన ఇతర అలవెన్సులు కూడా యివ్వబడును.

నిర్ణీత దరఖాస్తు ఫారమునకు స్వంత అడ్రసు స్టాంపులు (35 పైసలు) గల 28 సెం.మీ. × 12 సెం.మీ. పరిమాణంగల కవరు మరియు ఇండో నిప్పన్ ప్రిసెషన్ బేరింగ్స్ లిమిటెడ్, హైదరాబాద్ వారికి చెల్లించబడునట్లు తీసిన రు 2/— విలువగల పోస్టల్ ఆర్డరు, జతపర్చిన అభ్యర్థన పంపి పొందవచ్చును. గవర్నమెంటు/పబ్లిక్ సెక్టర్‌నందు పనిచేయుచున్న అభ్యర్థులు తమ దరఖాస్తులను సరియైన అధికారులద్వారా పంపవలెను. ఇతర నిబంధనలన్నియు సమానమైనా, షెడ్యూల్డు కులము/షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు ప్రాధాన్యత చూపబడును. భర్తీచేసిన దరఖాస్తు ఫారములను యీ క్రింది సంతకముదారునకు లేదా 15 మార్చి 1971కి మించక చేరునట్లు పంపవలెను.

పర్సనల్ ఆఫీసర్,
ఇండో—నిప్పన్ ప్రిసెషన్ బేరింగ్స్ లిమిటెడ్,
మౌలాలి, హైదరాబాద్—40.

A. A.




# యు. పి. లో ప్రభుత్వోద్యోగులకు వేతనసంఘం ఏర్పాటు విషయం

## పరిశీలనకు ముఖ్యమంత్రికి అధికారంఇస్తూ మంత్రివర్గం తీర్మానం

లక్నో, ఫిబ్రవరి 21: ప్రభుత్వోద్యోగులకు ఒక వేతన సంఘాన్ని ఏర్పాటుచేసే విషయం పరిశీలనకు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి టి. ఎన్. సింగ్‌కు అధికారమిస్తూ లక్నో. సి. మంత్రివర్గం నిన్న తీర్మానించింది.

ముఖ్యమంత్రి ఇటువంటి వేతన సంఘాన్ని నియమించే ముందు బడ్జెట్‌లో వనరులనుకూడా పరిశీలించుతారు. ఒకవేళ ఏర్పాటుచేయబడితే ఈ వేతన సంఘం స్థానిక స్వపరిపాలనా సంస్థల ఉద్యోగుల యొక్క వేతనాలు, విద్యాసంస్థల వేతనాలుకూడా పరిశీలిస్తుంది. ఈ సమయాలు వెల్లడి చేసిన అధికార ప్రతినిధి ప్రభుత్వ సిమ్మె జరిగిన రోజుల క్రింద ఉద్యోగులు కోల్పోయిన వారి జీతంపట్టు మాత్రం జరుగదు అని నిర్ధారించారు. ఉద్యోగులు రాష్ట్రంపట్ల తమకు గల బాధ్యతలను గుర్తెరిగి సెంటనే పనిలో చేరాలని, ముఖ్యంగా ప్రజలు ఎన్నికలలో పాల్గొనవున్న తరుణంలో బధి సమంజసం కాదని ఆ ప్రతినిధి అన్నారు.

మూక ఉమ్మడి శలవులు అనవసరమని ప్రభుత్వ ప్రతినిధి ఖండించారు. మంత్రివర్గం యీ చర్య కేవలం రాజకీయమైనదిగా భావించుతున్నామన్నారు.

మంత్రివర్గం రాష్ట్రంలో అధిక ధరలకు కేంద్రం విధ్వంస నిర్ణయంగా కేంద్రప్రభుత్వ ఉద్యోగుల జీతాలు పెంచివేయటమే కారణంగా భావిస్తున్నదని ఆ ప్రతినిధి అన్నారు.

### ఉద్యోగులచే ఉమ్మడి శలవు చర్య విరమణ

లక్నో, ఫిబ్రవరి 21: ఉత్తర

## కాకినాడ మునిసిపాలిటి

Rc. G4 Est. 10/70—71 Dt.15—2—71

### టెండరు నోటీసు

ఈ క్రింద వివరించిన పనులకు 17—3—71 తేది సా. 3 గంటల వరకు సీలు వేసిన టెండర్లను కాకినాడ మునిసిపాలిటీ సెక్రటరీవారుగాని లేక వారి ప్రతినిధిగాని స్వీకరించి, అదే రోజు సా. 3—30 గంటలకు తెరిచెదరు. టెండరు డాకుమెంట్లును, ఒక్కొక్క అయిటమును కెదురుగా తెలిపిన ఖరీదును చెల్లించి 15—3—71 సాయంత్రం 4 గంటవరకు కాకినాడ మునిసిపల్ ఇంజినీర్ వారినుండి పొందవచ్చును. ఒక్కొక్క పనికి ఎదురుగా తెలిపిన డిపాజిటు మొత్తమును కాకినాడ మునిసిపాలిటీ ట్రెజరీలో లోకముగా లేక మని ఆర్డరు ద్వారా 16—3—71 సా. 4 గంటల లోపు చెల్లించవలెను. చెక్కులను అంగీకరించరు. డిపాజిట్లు క్రింద డిమాండు డ్రాఫులు, నేషనల్ డిఫెన్స్, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లను, గవర్నమెంటు ప్రామిసరి నోట్లను టెండర్లుతోపాటు అంగీకరించెదరు. డిపాజిటు చెల్లించినట్లు చెలానును లేదా మరియొక విధంగా చెల్లించిన రసీదును టెండరుతో జతపరచని యెడల పనిరు టెండర్లు నిరాకరించెదరు.

| క్ర. నెం. | పని పేరు | అంచనా విలువ | డిపాజిట్ మొత్తం | షెడ్యూల్ ఖరీదు |
|---|---|---|---|---|
| | | రూ. | రూ. | రూ.పై |
| 1. | రైస్ డిపో వీధికి సుభాష్‌వీధి నుండి వల్లభాయ్‌వీధి వరకు ప్రత్యేక మరామతులు | 13000 | 325 | 4—16 |
| 2. | వల్లభాయ్‌వీధికి మునిసిపల్‌ఆఫీసునుండి సంత్రి వగడవారివీధి వరకు ప్రత్యేక మరామతులు. | 35000 | 875 | 10—30 |
| 3. | జవహర్‌వీధికి పేర్రాజువీధి నుండి ఆర్. ఆర్. రాయ్‌వీధి వరకు ప్రత్యేక మరామతులు | 45000 | 1125 | 10—30 |
| 4. | పేర్రాజువీధికి ఆర్. ఆర్. రాయ్‌వీధి, నుండి సుభాష్‌రోడ్డు వరకు ప్రత్యేక మరామతులు. | 70000 | 1750 | 15—45 |

(సం) అర్ ప్రసాదరావు,
సెక్రెటరీ.

ట్రెయాన్స్, రెయాన్ నూలు పట్టువంటి తళకలు. ప్రతి యొక్క మృదుత్వము, మెరుగును వృద్ధిచేసి, గోగునార, ప్రత్తి, పట్టు మొదలగు వాటినుండి చేయు గృహాలంకరణకు కావలసిన బట్టలు తయారుచేయ వీలగుచున్నది. పట్టు బట్టలకు శ్రేష్ఠకళగలిగిన రూపు నొసగుచున్నవి. కృత్రిమ దారముల ఉద్యోగ్రతలను ఎదుర్కొనగ శక్తి నొసగును. గాజు బట్టల పెనుసుదనమును తగ్గించును. కుచ్చులతో విగ విగలాడు నాణ్యమైన తివాసీలు, రగ్గులు, డ్రాంకెట్లు ఉత్పత్తి చేయవీలగును.

75, 100, 120, 150, 300 నెంబరులలో దొరుకును.

వ్యాపార సంప్రదింపులకు:

రేయాన్ ట్రేడర్స్ ప్రైవేట్ లిమిటెడ్

61, శంబుదాస్ విధి, మద్రాసు-1.

బెల్గ్రేడ్: రెలయాన్స్, ఫోన్: 90117 & 90118

కాలిక్: పి.బి.నం. 253, సేలం, పి.బి.నం. 154, మధుర పి.బి.నం. 1372, కోయంబత్తూర్.

NAS-119TG


# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కోర్కెల దినం

### గుడివాడలో

గుడివాడ, ఫిబ్రవరి 21 : గుడివాడ పురపాలక సంఘం సిబ్బంది సంయుక్త కార్యాచరణ సంఘంవారు కోర్కెల దినం జరిపారు. పురవీధుల వెంట ఊరేగింపు జరిపారు.

జి. హనుమంతరావు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. శ్రీయుతులు గంగిరెడ్డి, ఒ. వి. రమణయ్య, వెంగయ్య ప్రభృతులు ఉద్యోగుల కోర్కెలను గూర్చి ప్రసంగించారు. ఉద్యోగుల పట్ల సానుభూతిని వ్యక్త పరచారు.

శ్రీ కె. బాలకోటయ్య అభినందనలు తెలిపారు. (స్వ. వి)

### నర్సారావుపేట

నర్సారావుపేట, ఫిబ్రవరి 21 : ఎస్. జి. ఒ.లు నాలుగవ శ్రేణి సిబ్బంది, డ్రైవర్లు, ఉపాధ్యాయులు, మునిసిపల్ సిబ్బంది, పి. డబ్ల్యు. డి. పనివారల సంయుక్త కార్యాచరణ సమితి నర్సారావుపేట తాలూకాకు ఏర్పాటయింది.

కోర్కెలదినం జరిపారు. లింగంగుంట్ల కాలనీ నుండి 500ల మందితో ఊరేగింపు జరిపారు.

బహిరంగ సభకు శ్రీ ఎస్. ప్రసాదరావు అధ్యక్షత వహించారు. వివిధ సంఘాల ప్రతినిధులు ప్రసంగించారు. శ్రీయుతులు వద్దిముత్తుస్వామి, మహమ్మద్ మెహియుద్దీన్, కొత్తూరి వెంకటేశ్వర్లు, డి. రామనాథం, సంబూర్ ప్రభృతులు కూడా ప్రసంగించారు.

ఉద్యోగుల కోర్కెలను ప్రభుత్వం అంగీకరించాలని తీర్మానాన్ని శ్రీ పి. నీలకంఠయ్య ప్రతిపాదించారు.

### రేపల్లెలో

రేపల్లె, ఫిబ్రవరి 21 : రేపల్లె తాలూకా, కేంద్ర, రాష్ట్ర, ఎస్. జి. ఒ.లు, ఉపాధ్యాయులు, నాలుగవ తరగతి ఉద్యోగులు మొదలగు సంఘములు సంయుక్తముగ కోర్కెల దినం జరుపుకున్నారు. రేపలె తాలూకా కార్యాలయం నుండి బయలుదేరి రేపల్లె పురవీధులగుండా వెళ్లి, పురపాలక సంఘ భవనము ప్రక్కన ఎస్. జి. ఒ. మైదానము నకు ప్రశాంతముగా తమ కోర్కెల దినాన్ని ముందర ఊరేగింపు జేరి బహిరంగ సభ జరుగింది. సభకు తాలూకా ఎస్. జి. ఒ. అధ్యక్షులు శ్రీ ఎస్. రాజారావు అధ్యక్షత వహించారు. రేపల్లె శాసనసభ్యులు శ్రీ యడం నాగయ్య ఉద్యోగులపట్ల తమ సానుభూతిని తెలిపారు. శ్రీయుతులు కుందేటి సుబ్రహ్మణ్యం, మురుమూరి వెంకటేశ్వరరావు మొదలగువారు ఉద్యోగుల కోర్కెలకు సానుభూతి పలుకు వర్ణించారు. ఉద్యోగ సంఘముల ప్రతినిధులు తమ కోర్కెలను వివరించారు. కన్వీనరు శ్రీ వై. యు. వి. ఎం. గాంధి ఎందరు సమర్పణ చేశారు. (స్వ. వి)

—:o:—

## తెల్లాకుల వెంకటేశ్వర గుప్తా షష్టిపూర్తి

### తెనాలిలో సన్మానం

తెనాలి, ఫిబ్రవరి 21: తెనాలి శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆవరణలో కేంద్రమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య అధ్యక్షతను శ్రీ తెల్లాకుల వెంకటేశ్వర గుప్త షష్టిపూర్తి మహోత్సవ సన్మాన సభ జరిగింది. వివిధ ప్రాంతాలనుండి శ్రీ గుప్త శిష్యులు, శిష్యురాండ్రు కథకులు వందలాదిగా సన్మాన సభలో పాల్గొన్నారు.

శ్రీ బసవలింగ భాగవతార్ (మండపేట) శ్రీమతి ఇందిరాబాలభాగవతారిణి (చోడవరం) శ్రీ ముదపాక మల్లేశ్వరరావు భాగవతార్ (తణుకు) మొదలగు వారు హరికథా గానం చేశారు. శ్రీ తెల్లాకుల వెంకటేశ్వరగుప్త దంపతులను పుర వీధులలో మంగళ వాయిద్యాలతో ఊరేగించారు. గుప్తగారి శిష్యులు శిష్యురాండ్రు తమ గురువులైన వెంకటేశ్వర గుప్త దంపతులకు మాతృ వస్త్రాలు సూట సదర్లు, శాలువలు బహూకరించారు. శ్రీ వెంకటేశ్వర్లు గుప్త అభిమాన అనేక మంది ఆదుకకు శాలువలు బహూకరించారు.

ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ కోళ్ల పూడి బ్రహ్మరావు సభా కార్యక్రమాన్ని పరిచయం చారు. శ్రీ గాంధి రఘురామగుప్త సభను ప్రారంభించారు. మధుకలశము అను షష్టిపూర్తి సంచికను శ్రీ ఊటుకూరి ఉపేంద్ర గుప్త ఆవిష్కరించారు. కులపతి అను బిరుదును యిచ్చారు. సన్మాన పత్రం మీతాన వస్త్రాలు వైశ్యసంఘం విద్యానిధి సంఘం తరపున డా. సరోజినీదేవి 116 లు సమర్పించారు.

సభాధ్యక్షులు శ్రీ కొత్త రఘురామయ్య శ్రీ గుప్తను గురించి మాట్లాడుతూ ఆయన మేధాశక్తి కంటే త్యాగశీల అన్నారు. శ్రీ గుప్తగారికి ఆయన శిష్యురాలు శ్రీమతి శేషు కుమారి సువర్ణ ఘంటా పట్టు కంకణమును శ్రీ సంగా వెంకటేశ్వర్లుచేత బహూకరించారు. ఇంకా అనేక మంది సువర్ణ పుష్పమాలను సువర్ణఘంటా కంకణములను బహూకరించారు.

భువన విజయసభ జరిగినది. కవి పాండవ శ్రీ కొప్పరపూరి సత్యనారాయణ శ్రీకృష్ణ దేవరాయలు గాను, శ్రీ జమ్మలమడక పూర్ణచారాయశర్మ తిమ్మరుసు మంత్రిగాను, శ్రీ వాడిపాల సోమయాజులు పెద్దన్నగాను కరుణశ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రి తిమ్మనకవిగాను, శ్రీ ధనకుదరం వెంకటాచార్యులు ధూర్జటి కవిగాను, శ్రీ బందావనం రంగాచార్యులు రామలింగకవిగాను, శ్రీ కొండూరువీరరాఘవాచార్యులు రుద్రకవిగాను, శ్రీ ప్రతాని వెంకటసుబ్రహ్మణ్యం అయ్యలరాజు రామభద్ర కవిగాను, శ్రీ వి. అంజిరెడ్డి సూరన కవిగాను ఆస్థాన కవులుగా వ్యవహరించారు. రాజ బంధువుగా శ్రీ తెల్లాకుల వెంకటేశ్వర్లు గుప్తసారస్వత భువన విజయాన్ని పూర్తి చేశారు. కవులు అందరికీ కాశ్మీరు శాలువలు దక్షిణలను బహూకరించారు. ఆహ్వాన సంఘం తరపున శ్రీ కోళ్లపూడి బ్రహ్మరావు వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

### శతవృద్ధు మరణం

విజయవాడ, ఫిబ్రవరి 21 : 100 సంవత్సరాలకు పైగా జీవించిన శ్రీ యలకల మహాలక్ష్మయ్య యిక్కడ వించిపేటలో పరమపదించారు. ఆయనకు యిద్దరు కుమారులు యిద్దరు కుమార్తెలు ఉన్నారు.

గుంటూరుజిల్లా కలక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం జిల్లా గణాంక గ్రంథం (1967—69)ను ఈ సాధ్యను విడుదల చేశారు. వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ ఎస్. వి. రాజారావునుకూడా ఈ చిత్రంలో చూడవచ్చు.



విజయవాడ న్యాయవాది, ప్రముఖ న్యాయవాది శ్రీ పుచ్చా పూర్ణానందం షష్టిపూర్తి ఈ నెల 17న జరిగినప్పుడు తీసిన ఫొటో

# రాష్ట్రంలో కుటుంబ నియంత్రణ ఉద్యమం

ఒంగోలు, ఫిబ్రవరి 21 : కృష్ణాజిల్లా పెనమలూరు, నూజివీడు, ఘంటశాలపాలెం ట్యూబెక్టమీ శిబిరాలు నడిచాయి. 60 రోజులలో ఆరు వేల శస్త్రచికిత్సలు చేయడానికి నిర్వీరామంగా కృషి జరుగుతున్నది. ఈ శిబిరాలలో 161 ట్యూబెక్టమీ చికిత్సలు చేసినట్టు తెలుస్తున్నది.

ట్యూబెక్టమీ శస్త్రచికిత్స చేయించుకోవడానికి యింతవరకు మగాడు వేలమంది మహిళలు పేర్లు నమోదు చేయించుకొన్నారు. కంకిపాడు, ఒంగోలులో కూడా ట్యూబెక్టమీ శిబిరాలు ప్రారంభించడానికి కృషి జరుగుతున్నది. ఈ శిబిరాలలో ట్యూబెక్టమీ శస్త్రచికిత్స చేయించుకున్న ప్రతి స్త్రీకి ఒక చీర, రూ. 15 లు ఇస్తున్నారు. వారి రాకపోకల ఖర్చులు, భోజన సదుపాయం, వైద్య సదుపాయం, వారి పిల్లలకు, వారికి సేవ చేసేవారికి తిండి వసతి కూడా కలుగజేస్తున్నారు. మార్చి 31 వరకు ఈ శిబిరాలు సాగుతాయి.

### నూజివీడులో

నూజివీడు, ఫిబ్రవరి 21 : కృష్ణాజిల్లా నూజివీడు పంచాయితీసమితి ఆధ్వర్యమున నూజివీడు ప్రభుత్వపు ఆసుపత్రి ఆవరణలో ట్యూబెక్టమీ శిబిరానికి నూజివీడు రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీ జి. జేసు రత్నము ప్రారంభోత్సవము గావించారు.

ఈ సందర్భమున జరిగిన సభలో డాక్టరు పి వెంకటసుబ్బయ్య, డాక్టర్ వర్రవసారావు, బి డి ఒ. (ఇన్‌చార్జి) శ్రీ ఏం. ఎస్. శాస్త్రి, పసంగించారు.

ఈ శిబిరము నెల రోజులపాటు నిర్వహిస్తారు. మొదటి రోజు 10 అపరేషనులు జరిగాయి.

### వినుకొండలో

వినుకొండ, ఫిబ్రవరి 21 : వినుకొండ పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ శాఖవారు ట్యూబెక్టమీ శిబిరము ప్రారంభించారు. ఈ కేంద్రము రెండు నెలలు నిర్వహింపబడుతుంది. ఈ సందర్భముగా ఏర్పాటు చేయబడిన సభకు సమితి అధ్యక్షులు శ్రీ కె. ఆదిశేషయ్య అధ్యక్షతి వహించారు. ప్రభుత్వ డాక్టరు శ్రీ డి. కృష్ణమూర్తి యీ శిబిరమును పరిపుటకు గ్రామస్థులు ఉదారముగా విరాళములిచ్చి 20 పడకల వార్డును ఏర్పాటు చేసినందుకు వారిని అభినందించారు. పూర్వెండ్ మెడికల్ ఆఫీసరు డా. టి. కృష్ణమూర్తి యీ శిబిరమును ప్రారంభించారు. బి. డి. ఒ. శ్రీ ఎం. శ్రీనివాసరావు, తహసీల్దారు శ్రీ సి. సుబ్బయ్య ఉపన్యసించారు. వినుకొండ గ్రామ ఉపసర్పంచి శ్రీ పిరిపెట్టి సీతయ్య ఆసుపత్రికి కరంటు ప్రారంభునకు మీట నొక్కారు.

### మెదకలో

మెదక్, ఫిబ్రవరి 21 : మెదక్‌లో నిర్వహిస్తున్న ట్యూబెక్టమీ శిబిరం ముగింపు ఉత్సవ సందర్భంగా ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ ఇబ్రహీం అలీ అన్సారీ ప్రసంగించారు. ఆ శిబిరంలో 39 రోజులలో రెండు వేల ట్యూబెక్టమీ శస్త్ర చికిత్సలు చేశారు.

ఈ లాంటి శిబిరం ఒక దానిని మొదట

# దినఫలం

తూర్పు వ్యవహారాలకు: ఫిబ్రవరి 22 సోమవారం— తిథి మంచిది కాదు. మధ్యాహ్నం గం. 12.46 వరకు నక్షత్రం మంచిది కాదు. తరువాత మంచిది. 23 మంగళవారం— మంచిది.

ప్రయాణాలకు: ఫిబ్రవరి 22, సోమవారం— తిథి మంచిది కాదు.
22 మంగళవారం— తిథి మంచిది ఉదయం గం. 10.54 వరకు నక్షత్రం సామాన్యం. (వస్త్రము, దుర్ముహూర్తమును గమనించవలెను.)

జ్యోతిషఫలం: ఫిబ్రవరి 22: ఈతరపు గ్రహం వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు గుర్తింపరచటంలో బాగా ఉంటాయి. కొన్ని వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగడంవల్ల ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. ఉద్యోగంలో యితరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు. మీ తాలూకు వస్తువులు లేదా ప్రమాదం ఉంది. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. విద్యార్థులు సామాన్యంగా కృతార్థులు కాగలరు.

### 22-2-71 సోమవారం

శ. సం. 1892 పింగళ సం॥ మాఘ 3

### మేషం

వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. సమయానికి ఏదో ఒక విధంగా డబ్బు చేతికి రాగలదు. ఆరోగ్యం బాగా ఉంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. భరణి నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

### వృషభం

కొన్ని వ్యవహారాల్లో అందోళనకలిగించే పరిస్థితి నిర్మితమవుతుంది. ఉద్యోగంలో మెప్పుకు రాని కార్యభారాన్ని వహిస్తారు. ఆరోగ్యం బాగా ఉండదు. కృత్తికా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

### మిథునం

ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. ఆర్ద్రా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

### కర్కాటకం

వృత్తిలో పాటవారి పోటీ పెరుగుతుంది. కొన్ని వ్యవహారాల్లో మీరు అనుకోనిది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. అధిక వ్యయం జరుగుతుంది. ఆశ్లేష నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

### సింహం

వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. మఘా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

### కన్య

సామాన్యమైన పనులకు కూడా మీరు ఎంతో కృషి చేయవలసి వస్తుంది. ఉద్యోగంలో గౌరవప్రాబల్యాలు బాగా ఉంటాయి. పుణ్య కార్యాలు చేస్తారు. ఉత్తరా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

### తుల

వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించగలవు. సంతోషకరమైన వార్తలను వింటారు. సజ్జన సాంగత్యం అభిస్తుంది. స్వాతి నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

### వృశ్చికం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి. రాబడిని డబ్బు సమయానికి అందగలదు. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. జ్యేష్ఠా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

### ధనుస్సు

ఈ దినం మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు. ప్రయాణాలు చేస్తారు. పూర్వాషాఢ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

### మకరం

వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. దైవ కార్యాలు నెరవేరతాయి. సాటి వారితో గౌరవం లభిస్తుంది. ఉత్తరాభాద్ర నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

### కుంభం

వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. దైవ కార్యాలు నెరవేరతాయి. సాటి వారితో గౌరవం లభిస్తుంది. ఉత్తరాభాద్ర నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

### మీనం

వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. సమయానికి ఏదో ఒక విధంగా డబ్బు చేతికి రాగలదు. ఆరోగ్యం బాగా ఉంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. భరణి నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

## ఆయుర్వేద వైద్య సంచారక కేంద్రం

### రాజోలులో ఏర్పాటు

రాజోలు, ఫిబ్రవరి 21 : రాజోలులో ఆయుర్వేద వైద్య చికిత్స పరిశోధన సంచార కేంద్రమును ఆంధ్రప్రదేశ్ భారతీయ వైద్య డైరెక్టరు శ్రీ బి. శివేంద్ర, కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి సమక్షములో ప్రారంభోత్సవం జరిపారు. కేంద్ర ప్రభుత్వపు గ్రాంటులతో రాష్ట్ర ప్రభుత్వము దేశీయ వైద్య ప్రోత్సాహక పథకము క్రింద ఈ కార్యక్రమము ప్రారంభించబడింది. గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోనూ, న్యూఢిల్లీలోనూ పట్టి కేంద్రములు స్థాపించబడినవి. ఆంధ్రప్రదేశ్‌లో ఇది మొట్టమొదటి కేంద్రం. ఈ కేంద్రమునకు ఒక నెలకు రు॥ శకటము కూడా సమకూర్చబడింది.

ఈ కేంద్రములోగల ఒక మంచి ఆయుర్వేద వైద్యులు, మరియొక ఆడ ఆయుర్వేద వైద్యురాలు వైద్యసహాయములు తక్కువగా కలిగిన గ్రామీణ ప్రాంతములలో పర్యటించి ఇంటింటికీ ఆయా ప్రాంతములలో గల రోగులకు వివరములు తెలుసుకుని ప్రాంతీయ వైద్యులు చేయుచున్న చికిత్సా పద్ధతులను తెలుసుకుని ఆయుర్వేద వైద్యం ద్వారా అంతకంటే మంచి పద్ధతులను రోగులకు ఉచితముగా సలహాలు ఇచ్చి వ్యాధి నివారణ చేయుట ఈ కేంద్రము యొక్క ప్రధాన కార్యక్రమమై ఉన్నది.

ఈ కేంద్ర ప్రారంభోత్సవమునకు కేంద్ర మంత్రి శ్రీ ఎస్. ఎల్. శాస్త్రి, శాసనసభ్యులు శ్రీ నైనాల గణేశ్వరరావు, సమితి అధ్యక్షులు శ్రీ రుద్రరాజు తిమరాజు, సర్పంచ్ శ్రీ మన్నవాగేశ్వరరావు గుంటూరు ఆయుర్వేద కళాశాల అధ్యక్షులు శ్రీ గరికపాటి వెంకటేశ్వర శాస్త్రి, డాక్టరు అంబర్‌ఖాన, శ్రీరామమూర్తి ఆయుర్వేదాచార్యులు శ్రీయుతులు ఛమిడిపాటి సరిసింహశాస్త్రి, గోవిందరాజుల వెంకటరామశాస్త్రి మున్నగు ప్రముఖులు విచ్చేశారు. పాలకొల్లు ఆయుర్వేద వైద్య ప్రముఖులు శ్రీ ఛమిడిపాటి సూర్యనారాయణ ప్రారంభోత్సవములో ప్రసంగించారు. డాక్టరు పెరుపూడి విశ్వేశ్వరరావు వందనము సమర్పణచేశారు. (స్వ.వి.)

—:o:—

## విజయవాడలో రూపకళా షో రూమ్

విజయవాడ, ఫిబ్రవరి 21 : విజయవాడ గవర్నర్‌పేట ఓసెంట్‌రోడ్‌లో కందుకూరి వెంకయ్య అండ్‌కోవారు ఏర్పాటుచేసిన రూపకళా సోరూమ్ (వస్త్రాల దుకాణం) కేంద్రమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు 14న ప్రారంభోత్సవం గావించారు. ఈ ప్రారంభోత్సవ సభకు శ్రీ పచ్చిపులుసు వెంకట సుబ్బారావు అధ్యక్షత వహించారు. పట్టణ ప్రముఖులు, సలహాదారు వ్యాపారస్తుల ప్రారంభోత్సవానికి హాజరయినారు.

—:o:—

## సంగం జాగర్లమూడిలో బాలలచిత్రకళాప్రదర్శనము

రేపల్లె, ఫిబ్రవరి 21: సంగం జాగర్లమూడిలో బాలల చిత్రకళాప్రదర్శన జరిగింది. శ్రీ వెల్లటూరి పూర్ణానందశర్మ నవరంగ్ చిత్రకళానికేతన్ తరపున దీనిని నిర్వహించారు. బాలలలో గల నిర్మాణాత్మక సృజనాశక్తిని వెలువరించుటకు ప్రదర్శనములు ఏర్పాటు చేయబడినవన్నారు. (స్వ. వి.)

—:o:—

## జి. రామారావు మృతి

విజయవాడ, ఫిబ్రవరి 21 : ఏలూరులో లేబర్ ఆఫీసరు శ్రీ జి. రామారావు హఠాత్తుగా ఏలూరులో నిర్యాణించారు. ఆయనకు భార్య, ఒక కుమార్తె ఉన్నారు. ఆయన కార్మిక శాఖలో ఎనిమిది సంవత్సరాలుగా అనేక హోదాలలో పని చేశారు.

వారి మృతికి ఏలూరులోని ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టరు కార్యాలయ సిబ్బంది జిల్లా లేబర్ ఇన్‌స్పెక్టరు, విజయవాడలోని శ్రీ రామారావు మృతికి సంతాపం ప్రకటించి వారి కుటుంబీకులకు తమ సానుభూతి తెలియచేశారు.

## 'ఆయుర్వేద బంధు' శ్రీ బి. ఎస్. మూర్తి

### రాజోలులో బిరుద ప్రదానం

రాజోలు, ఫిబ్రవరి 21: కేంద్ర ఆరోగ్య శాఖ సహాయమంత్రి శ్రీ బి. యస్. మూర్తికి గోదావరిమండల ఆయుర్వేద మండలి సహజీవన సభ రాజోలు శ్రీ నిరభాను పురమందిరములో సన్మానములు జరిపి ఆయుర్వేదబంధు బిరుదును ప్రదానం చేశారు. ఈ సందర్భములో జరిగిన బహిరంగసభకు గుంటూరు రామకృష్ణా యురేదు కళాశాల అధ్యక్షులు శ్రీ గరికపాటి లక్ష్మీనరసింహశాస్త్రి అధ్యక్షత వహించారు. పండితులు శ్రీ నిట్టల అంతర్వేదిరావు వధాన్లు, శ్రీ కడియాల వెంకటేశ్వర్లు, వేద పటనానందకరము ఆయుర్వేదాచార్య శ్రీ మైలవరపు వెంకటసుబ్రహ్మణ్యశాస్త్రి ధన్వంతరి ప్రార్థనలు జరిపారు. ఆహ్వాన సంఘ అధ్యక్షులు శ్రీ పారుపూడి నిత్యేశ్వరరావు మంత్రిని నూతన వస్త్రములతో సత్కరించారు. బిరుదు ప్రదానములు గావించారు.

శ్రీ భమిడిపాటి సూర్యనారాయణ ప్రసంగించుతూ, యుర్వేదములో కుటుంబ నియంత్రణకై అనేక ప్రక్రియలు కలవని సమోతకముగా యువజనులు నరిచి కేంద్ర ప్రభుత్వము వీటిని రిశోధించి వ్యాప్తిలోనికి రెచ్చి దేశీయ వైద్యములను ప్రోత్సహించి విదేశీయ మారక ద్రవ్యమును ఎదా పొదుపలి. విజ్ఞప్తి చేశారు.

సభాధ్యక్షులు శ్రీ వెంకటశాస్త్రి తమ అధ్యక్షోపన్యాసములో ఇటీవల కేంద్రప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇండియన్ మెడిసిన్ బిల్లు ద్వారా మన ఆయుర్వేద వైద్యము వైద్యులు కొంత వెనుకంజలోనికి తోడిరన్నారు. ఆయుర్వేద వైద్య గ్రంథములు సంస్కృతములోనే వున్నవి. వీటిని సరియైన తెలుగు భాషలోకి అనువదించవలసి బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. అవుషధ నిర్మాణములో అనేక మంచి, గుణ భేదములు కలవు. వీటన్నిటిని చికిత్సా శాలలో పరిశోధించి నీటి నిర్ణయము ప్రజల కందించవ సియున్న వన్నారు. శ్రీ మూర్తి తనకు ఇచ్చిన సన్మానమునకు కృతజ్ఞతను తెలియచేయుచూ, ప్రపంచ విద్యాతి గాంచి వేదు శాస్త్రాలన్నియు ఆయుర్వేద వైద్యమును ఉద్ధరించుకొనవలసిన బాధ్యత పండితులపైన అనుభవజ్ఞులైన వైద్యులపైన కలదనీ, అనుభవజ్ఞులైన శాస్త్రజ్ఞుల ప్రభుత్వమునకు తగు సూచనలిచ్చి తోడ్పడాలయినదనియూ ఆయుర్వేదోన్నతికు ప్రభుత్వము చేయుచలిగినంతసేరకు చేయుటకు సంసిద్ధముగా యున్నదని వినరించారు. శ్రీ పారుపూడి నిత్యేశ్వరరావు కృతజ్ఞతాభివందనము అర్పించారు. (స్వ. వి.)

—:o:—

## జి. రామారావు మృతి

విజయవాడ, ఫిబ్రవరి 21 : ఏలూరులో లేబర్ ఆఫీసరు శ్రీ జి. రామారావు హఠాత్తుగా ఏలూరులో నిర్యాణించారు. ఆయనకు భార్య, ఒక కుమార్తె ఉన్నారు. ఆయన కార్మిక శాఖలో అనేక సంవత్సరాలుగా అనేక హోదాలలో పని చేశారు.

వారి మృతికి ఏలూరులోని ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టరు కార్యాలయ సిబ్బంది జిల్లా లేబర్ ఇన్‌స్పెక్టరు, విజయవాడలోని శ్రీ రామారావు మృతికి సంతాపం ప్రకటించి వారి కుటుంబీకులకు తమ సానుభూతి తెలియచేశారు.

# ఏడవ తరగతి ఉమ్మడి పరీక్షల ప్రయోజనం

—విద్యాశాఖ డైరెక్టర్ వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 21 : ఈ ఏడాది నీ,పిలో నిర్వహించబడబోతున్న 7వ తరగతి ఉమ్మడి పరీక్షల విషయమై కొన్ని ముఖ్యమైన అంశాలను గురించి విద్యాశాఖ డైరెక్టర్ ఒక పత్రికా ప్రకటనలో ఈ క్రింది విధంగా తెలియజేశారు :

ఏడవ తరగతి ఉమ్మడి పరీక్ష ఆధారంగా ప్రతి సమాజాభివృద్ధి బ్లాకులోను ఇద్దరికి ఒక్కొక్కరికి ఏడాదికి 1200 రూపాయల మొత్తము మేరకు ప్రోత్సాహక ప్రాతిపదికగా ఉపకార వేతనాలు 1971—72 నుంచి ఇవ్వాలని కేంద్రప్రభుత్వం తలపెట్టింది. గ్రామీణ ప్రాంతాలలో తెలివయిన బాలబాలికలను ప్రోత్సహించడం, సెకెండరీ విద్యాభ్యాసంలో వారికి ఆర్థిక సహాయం చేయడం ఈ పరీక్షల ప్రయోజనం. ఈ పరీక్షల ఫలితాల ఆధారంగా గ్రామేతర ప్రాంతాలవారికి కూడా తగు ప్రోత్సాహం కలిగించడం జరుగుతుంది.

ఏడవ తరగతి ఉన్న పాఠశాలలన్నీ పరీక్ష కేంద్రాలుగా ఉంటాయి. అంటే విద్యార్థులు తాము ఇప్పుడు ఎక్కడ చదువుతున్నారో అక్కడే పరీక్షలు వ్రాస్తారు. ప్రస్తుతం ఉన్న ఏడవ తరగతి సమగ్ర పాఠ్య ప్రణాళిక ప్రాతిపదికపై ఈ పరీక్షలు నిర్వహిస్తారు. పాఠ్య ప్రణాళిక ఇప్పుడే నిర్ణయించబడుతున్న ఆలోచన నిరాధారం.

వచ్చే పరీక్షలకుగాను, కొన్ని పాఠశాలల్లో ప్రభుత్వం అదేశించిన పుస్తకాలు కాకుండా, ఇతర పుస్తకాలు అనుసరించబడుతున్న చోట, వాటికి కూడా అనుమతి ఇవ్వడానికి విద్యాశాఖ డైరెక్టర్ అంగీకరించారు. ఈ చివరి క్షణములో ప్రభుత్వం నిర్ణయించిన పుస్తకాలను విద్యార్థులు, అధ్యాపకులు అనుసరించడం వల్ల ఖర్చే ఇబ్బందులు నివారించడానికి ఈ చర్య తీసుకున్నాము.

ఈ ఏడవ తరగతి ఉమ్మడి పరీక్షకు పరీక్షా రుసుం ఉండదు. అన్ని సెకెండరీ పాఠశాలల్లో ఉన్న ప్రత్యేక రుసుం నిధిలో కొంత, ఈ పరీక్షల కోసం ఖర్చుపెడతారు. పరీక్షలలో సమాధానాలు వ్రాసేందుకు కాగితాలు అన్ని సెకెండరీ పాఠశాలల్లో ఉచితంగా సప్లయి చేస్తారు. అయితే ప్రత్యేక రుసుం వసూలు చేయని అప్పర్ స్కూల్స్‌లో మూడు రూపాయలకు మించకుండా రుసుము వసూలు చేస్తారు.

ఆరు ప్రశ్నాపత్రాలు ఉంటాయి. రోజుకొక పరీక్ష నిర్వహిస్తారు. కాల వ్యవధి రెండు గంటలు. ఈ ఉమ్మడి పరీక్షల్లో ఉత్తీర్ణులు కాని విద్యార్థులను తరగతిలో వారికి వచ్చే మార్కులు పరిశీలించి, పై తరగతికి పంపే విషయం పరిశీలిస్తారు. అందువల్ల విద్యార్థులుకాని, ఉపాధ్యాయులుకాని పిల్లల తల్లిదండ్రులు గాని అనవసరమైన ఆందోళన చెంద నక్కరలేదు.

ముందు ముందు ఎస్. ఎస్. సి. పరీక్షల సమయంలో పెద్ద యెత్తున వృథా వ్యయం కాకుండా నివారించేందుకుగాను ఏడవ తరగతి ఉమ్మడి పరీక్షలు నిర్వహించాలని తలపెట్టారు. విద్యావిలువలను గురించే వారంతా ఈ చర్యను బలపరచని, అపోహల నివృత్తికి తోడ్పడగలరని విద్యాశాఖ డైరెక్టర్ ఆశిస్తున్నారు.

## పాకిస్తాన్‌లో సైన్యం చేతి ఉత్తరాల బట్వాడా

### పోలీసిబ్బంది సమ్మె కారణంగా

ఢాకా, ఫిబ్రవరి 21: పాకిస్తాన్ అంతటా 12 వేల మందికి పైగా తపాలా ఉద్యోగులు సమ్మె చేస్తున్నందువల్ల ముఖ్యమైన తపాలాను సైనికులు, పోలీసులు మొన్న బట్వాడా చేశారు.

రైల్వే సిబ్బంది, పోలీసులు ఉత్తరాలు బట్వాడా చేశారు.

సమ్మె విరమింపచేయడానికి కృషి చేయవలసిందిగా అవామీలీగ్ పార్టీ అధ్యక్షుడు షేక్‌ముజిబుర్‌రహ్మాన్‌ను పెషావర్, పెల్లిగ్రామ్ కాలా డైరెక్టర్ జనరల్ కోరారు.

తమ వేతనాలు, తదితర సౌకర్యాలకు సంబంధించి 9 అంశాల కార్యక్రమం అమలు చేయవలసిందిగా అధికారులను తపాలా సిబ్బంది ఒత్తిడి చేస్తున్నారు.

—:o:—

## గౌహతిలో నక్సలైట్ అగ్రనాయకుని అరెస్టు

గౌహతి, ఫిబ్రవరి 21 : పశ్చిమబెంగాలుకు చెందిన ఒక ముఖ్యమైన నక్సలైట్ నాయకుడుగా పేర్కొనబడుతున్న రామూ అని తమువాన్‌చటర్జీని నిన్న ఇక్కడ అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

రైల్వే ఉద్యోగులవాడ హిందుస్థాన్‌లో నివసిస్తున్న ఒక యువకుణ్ణి కూడా పోలీసులు ఈ నక్సలైట్ నాయకుని తోపాటు అరెస్టు చేశారు.

శ్రీ చటర్జీ (వయస్సు 26) ఒక సంవత్సరం పైగా అస్సాం గ్రామీణ ప్రాంతాలలో నక్సలైట్ స్థావరాలను ఏర్పాటు చేస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

వేరాపు మాచింలే కొన్ని ఎత్తాలు ఈ ఇరువురి వద్ద పట్టుబడ్డాయి అని కూడా పోలీసులు తెలిపారు.

## చవాన్‌కు అనారోగ్యం

### హైదరాబాద్ ప్రయాణం రద్దు

బొంబాయి, ఫిబ్రవరి 21 ఎన్నికల ప్రచారం నిమిత్తం ఇక్కడకు వచ్చిన కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్‌కు నిన్న అకస్మాత్తుగా జలుబు చేసింది.

శ్రీ చవాన్ నేడు తమ హైదరాబాద్ ప్రయాణాన్ని రద్దు చేసుకున్నట్లు ఆయన కార్యాలయ ప్రతినిధి ఒకరు నిన్నరాత్రి తెల్పారు.

## ఉస్మానియా బి. ఇ. పరీక్షా ఫలితాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 21 : ఉస్మానియా విశ్వవిద్యాలయం 1970 డిశంబర్‌లో నిర్వహించిన బి. ఇ. IV v (సివిల్) 11వ సెమిస్టర్ పరీక్షా ఫలితాలు :

ఈ క్రింది నంబర్లు గల అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు:—764 66 నుంచి 74 76 77 81 82 85 నుంచి 88 90 నుంచి 95 97 నుంచి 802 04 నుంచి 10 12 13 16 2012 నుంచి 22 24 నుంచి 29 3634 39 43 48 49 54 55 56 60 62 64 65 68 69 75 77 79 81 82 83 85 86 88 3800.

ఈ క్రిందివారు పరీక్ష పూర్తి చేశారు: 3815 3696 97 98 99. సెమిస్టర్ మార్కులకోసం 3658 నెంబరు ఫలితం నిలిపివేయ బడినది.

కళాశాల నుంచి క్రియెట్స్ సర్టిఫికేట్ కానందున 3659 3694 3695 3678 నంబర్ల అభ్యర్థుల ఫలితములు నిలిపివేయబడినది.

—:o:—

## హరిహరదాస్ కాలధర్మం

కటక్, ఫిబ్రవరి 21: సర్వోదయ నాయకుడు ఆచార్య హరిహరదాస్ దీర్ఘ కాల అస్వస్థత అనంతరం తన 95 వ ఏట నేటి ఉదయం ఇక్కడ కాలధర్మం చెందారు. ఆరోజే సిద్ధాంతాన్ని ప్రబోధిస్తూ ఆయన పెక్కు పాద యాత్రలు జరిపారు. స్వాతంత్ర్యోద్యమ కాలంలో పలుసార్లు అరెస్టు అయ్యారు.

—:o:—

హైదరాబాదు, ఫిబ్రవరి 21 : ప్రభుత్వ సీట్ కాలేజ్ విద్యార్థులు 9 రోజులుగా చేస్తున్న సమ్మెను, వారి సమస్యలు పరిష్కరించుటకు సత్వర చర్యలు తీసుకో గలమని విద్యాశాఖ డైరెక్టరు ఇచ్చిన హామీపై విరమించారు.

ఐక్యరాజ్యసమితికి చెందిన శరణార్థుల సముద్ధరణ అధికారి (సిస్సి) సదరుల్లీన్ లగాఖాన్ ఈ నెల 15న ఢిల్లీలో రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని కలుసుకున్నారు.

## జలంధర్‌లో కేంద్రమంత్రి స్వరణ్‌సింగ్‌కు గడ్డు స్థితి

### సంస్థా కాంగ్రెసు అభ్యర్థినుంచి గట్టి పోటీ

చండీగఢ్, ఫిబ్రవరి 21: పంజాబ్‌లో ఎన్నికల వాతావరణం రాను రాను తీవ్రరూపం దాల్చుతున్నది.

కేంద్రమంత్రులు శ్రీ స్వరణ్‌సింగ్, శ్రీ ఇక్బాల్‌సింగ్, లోకసభ సభ్యుడు శ్రీ గుర్దయాల్‌సింగ్ ధిల్లాన్‌లు తమ నియోజక వర్గాలలో గట్టి పోటీని ఎదుర్కోవలసిన పరిస్థితి నిర్మాణమవుతున్నది.

జలంధర్ నియోజక వర్గంలో శ్రీ స్వరన్‌సింగ్‌తో పాటు ఎనిమిది మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. స్వరన్‌సింగ్ 1952నుంచి ఈ నియోజకవర్గంలో పోటీ చేసి గెలుస్తున్నారు.

ఈయనకు ఇప్పుడు ప్రధాన పోటీ సంస్థా కాంగ్రెసు అభ్యర్థినుంచి వచ్చింది. ఈయన స్థానిక దినపత్రిక యజమాని శ్రీ వీరేంద్ర. జలంధర్‌లో పెద్ద భూస్వామి ఇక్బాల్‌సింగ్ ధిల్లాన్ అకాలీదల్ సింగ్ అభ్యర్థి. మరొక అభ్యర్థి దుసెదుసెదుషేహురీ (రిపబ్లికన్ పార్టీ), ఈయనకు హరిజనవోట్లు అధికంగా వున్నాయి.

పంజాబ్‌లో ఈ సారి కులతత్వం పై వోట్ల విభజన జరుగుతుందని భావిస్తున్నారు. జలంధర్ నియోజక వర్గంలో ఆయిదు లక్షల పైగా వోట్లు వున్నవి.

సంస్థాకాంగ్రెస్ అభ్యర్థి శ్రీ వీరేంద్రను జనసంఘం, స్వతంత్ర, ఎస్. ఎస్. పి. లు బలపరుస్తున్నవి. 1967 ఎన్నికలలో అకాలీదల్ అభ్యర్థి పై స్వరన్‌సింగ్ 31 వేల వోట్ల మెజారిటీతో గెలిచారు.

ఇక రెండవది ఫతేఘర్ నియోజక వర్గం: ఇక్కడ ఎనిమిది మంది అభ్యర్థులున్నారు. ప్రముఖ అభ్యర్థి కేంద్ర ఉపమంత్రి ఇక్బాల్ సింగ్ (కాంగ్రెసు). ఇక్కడ మరి ఇద్దరు ప్రముఖులుసుంచి గట్టి పోటీ నిర్మాణమైంది. వీరు పంజాబ్ ముఖ్యమంత్రి తమ్ముడు గుర్దాస్ సింగ్‌బాదల్ (అకాలీదల్), జనసంఘం అభ్యర్థి హనుమాన్‌దాస్‌లు. మరొకరు బి. కె. డి. అభ్యర్థి యోగిరాజ్‌నూర్యదేవ్.

—:o:—

## రాష్ట్రంలో కావలసిన 2న్నర కోట్ల బ్యాలట్ పత్రాల ముద్రణ పూర్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 21: లోక్ సభకు మధ్యంతర ఎన్నికలలో అవసరమైన 2న్నర కోట్ల బ్యాలట్ పత్రాల ముద్రణ అప్పుడే పూర్తి అయింది.

దూరపు జిల్లాలకు ఉద్దేశించిన బ్యాలట్ పత్రాలను పంపటం జరిగింది. మిగిలిన చోట్లకు పంపడం తుదిదశలో ఉన్నది అని ప్రధాన ఎన్నికల అధికారి, ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. కాదర్ నేడొక ప్రకటనలో తెలియజేశారు.

## స్థానం కాలధర్మం

(1వ పేజీ తరువాయి)

చేతిని జన్మించారు. ఈయనకు 1956 లో పద్మశ్రీ బిరుదం ఇచ్చారు.

జీవిత విశేషాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 21: స్థానం నరసింహారావు 1902లో జన్మించారు. మొట్టమొదటిసారిగా 1919లో నాటక ప్రదర్శనలో పాత్ర ధరించారు. తరువాత సంవత్సరం శ్రీ రామానిలాల్ సభ ప్రారంభం అయింది. ఈ సభ ప్రదర్శించిన నాటకాలలో శ్రీ స్థానం రాణించారు.

స్త్రీలు నాటకాలలో స్త్రీపాత్ర ధరించడానికి ముందుకురాని రోజులలో శ్రీ స్థానం ముందుకువచ్చి స్త్రీవేషాలు ధరించి చంద్రమతి, లోపాముద్ర, చిత్రాంగి, సత్యభామ, యశోద, చండికలవంటి పాత్రలను రసరంజితంగా పోషించారు. స్త్రీపాత్ర ధరించినప్పుడు స్త్రీవలె వ్యవహరించడం, మాట్లాడడం ఆయన విశిష్టత.

1956 పద్మశ్రీ బిరుదు ఇచ్చి ప్రభుత్వం గౌరవించింది. 1961 రాష్ట్రపతి అవార్డు లభించింది. నటకవచం, నటశేఖర, నాటకకళాప్రపూర్ణ వంటి బిరుదులన్నింటినీ శ్రీ స్థానం అందారు.

## తెలంగాణా ప్రజా సమితి దుండగాలు

### ఎస్. ఎస్. పి వాయకుని ఆరోపణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 21 : తెలంగాణా ప్రజాసమితికి చెందిన కొందరు కార్యకర్తలు వారి నాయకుల మద్దతుతో గూండాచర్యలు జరుపుతున్నారని సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఎం. మాధవరెడ్డి పేర్కొంటున్నారు. అలాంటి రెచ్చగొట్టే కార్యక్రమాలవారు ఆపు చేయకపోతే శాంతి పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందన్నారు.

బాంబాగ్ ప్రాంతంలో ఎస్. ఎస్. పి. ఎన్నికల కార్యాలయంపై కొన్ని రాళ్లు రువ్వడం జరిగిందని ఆయన ఆరోపించారు. గన్ ఫౌండరీ ప్రాంతంలో ఎస్. ఎస్. పి.కి చెందిన కొందరు కార్యకర్తలపై ఫిబ్రవరి 19న కొందరు దాడి చేశారన్నారు.

—:o:—

## హుజూరాబాద్‌లో ట్యూబెక్టమీ శిబిరం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 21 : కరీంనగర్ జిల్లాలో హుజూరాబాద్‌లో కలెక్టర్ శ్రీ ఎస్. వి. సుబ్రహ్మణ్యం యిటీవల ట్యూబెక్టమీ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో 1100 మందికి నసబందీ చేశారని, వచ్చేనెల నెలాఖరులో ట్యూబెక్టమీ ఆపరేషన్‌లయినా జరగగలవనే తాము భావిస్తున్నామని ఆయన అన్నారు.

సమితి అధ్యక్షుడు శ్రీ సి. జనార్దనరెడ్డి న్యాయవాది శ్రీ జగన్నాథనాయుడు మా గ్రామాలు.

జిల్లా ఆరోగ్య, వైద్యశాఖ అధికారి డాక్టర్ సుబ్రహ్మణ్యం స్వాగతం చెప్పారు.

## జంటనగరాల్లో వరద బాధితుల పునరావాసం

### ప్రభుత్వంచే రు. 303 లక్షల ఋణం మంజూరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 21 : హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాల్లో గత సెప్టెంబర్‌లో సంభవించిన వరదలవల్ల బాధితులయిన వారికి పునరావాసానికి సూచీరి గట్టు, మహా భూగర్భ డ్రయినేజి పథకం మరమ్మతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 303 లక్షల రూపాయలు కేటాయించింది.

ప్రభుత్వం ఒక పత్రికా ప్రకటనచేస్తూ వరదలవల్ల దెబ్బతిన్న మున్సిపల్ రోడ్ల మరమ్మతుకు గత నవంబర్‌లో మంజూరు చేసిన 25 లక్షల రూపాయలు కాక, మరి 20 లక్షల రూపాయలు ఋణం మున్సిపల్ కార్పొరేషన్‌కుమంజూరుచేసినట్లు తెలియజేసింది. జంటనగరాల్లో వరదలవల్ల దెబ్బతిన్న ప్రభుత్వ గృహాదర్శ మరమ్మతులకు రహదారులు, భవనాల, శాఖకు అయిదు లక్షల రూపాయలు మంజూరు చేశారు.

మున్సిపల్ భవనాల మరమ్మతుకు మున్సిపల్ కార్పొరేషన్‌కు మూడు లక్షల రూపాయలు మంజూరు చేశారు.

మూసీనది గట్టు, మహా డ్రయినేజి పథకం మరమ్మతుకు మున్సిపల్ కార్పొరేషన్‌కు 150 లక్షల రూపాయలు ఋణం మంజూరు చేసింది.

వరద దెబ్బకు గురి అయిన కుటుంబాలకు పునరావాసానికి స్థలాన్ని కేటరించేందుకు, కార్పొరేషన్‌కు 25 లక్షల రూపాయలు ఋణం మంజూరు చేశారు.

వరదలవల్ల జంట నగరాల్లో కూలిపోయిన, దెబ్బతిన్న ఇళ్ల యజమానులకు ఋణాలు సమకూరేందుకు కార్పొరేషన్‌కు గత డిసెంబరులో ఇప్పుడు 25 లక్షల రూపాయలు ఋణం కొత్త, మరి 25 లక్షల రూపాయలు మంజూరు చేశారు.

వరదదెబ్బతిన్న కుటుంబాల పునరావాసానికి గృహాల నిర్మాణానికి కార్పొరేషన్‌కు 25 లక్షల రుపాయలు ఋణం మంజూరు చేశారు.

## ఢిల్లీలో కొత్త కాంగ్రెస్, జనసంఘ మధ్యతీవ్రపోటీ

(1 వ పేజీ తరువాయి)

తర్వాత వారు ఎన్నికల ప్రచారం ప్రారంభించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఇటీవలి, రాజధానిలో ఒక రోజంతా, అన్ని నియోజక వర్గాలలోను సభలలో మాట్లాడుతూ ముమ్మరమైన, పాడాడిలో కూడిన ప్రచారం సాగించారు.

ఛాందినీచౌక్‌లో జనసంఘం అభ్యర్థి శ్రీ రామ్‌గోపాల్ షాల్‌వాలే, శ్రీమతి సుభద్రా జోషి (కొత్త కాంగ్రెసు)లో పోటీ చేస్తున్నారు. మొత్తం యీ స్థానానికి 11 మంది అభ్యర్థులు పోటీలో వున్నారు.

జనసంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. బి. వాజపేయీని, 1962లో బలరాంపూరు (యు. పి)లో శ్రీమతి జోషి వోడించి ఉన్నందున, బహుశా, యిప్పుడు, శ్రీమతి జోషిని పోటీకి అభ్యర్థిగా నిలబెట్టడం జరిగి ఉండాలి. కాని శ్రీ వాజపేయీ, 1967లో విజయం సాధించారు.

ఈ నియోజక వర్గంలో జనసంఘంకు, కొత్త కాంగ్రెసుకుకూడా, ఫలం బలం ఉన్నది.

ఇందులో పరిగణించవలసినది, వోటర్లలో మొత్తం 28 శాతం, 1.95 లక్షల మంది ముస్లిములు కావటం. మొదటి మూడు సార్లు శ్రీకి ఎన్నికలలోను, ముస్లిములు అప్పటి జన్‌సంఘం ఉన్న కాంగ్రెసుకు ఎక్కువగా వోటు చేశారు అని అంచనా వేయబడింది. అయితే 1967లో ముస్లిం ఇండిపెండెంట్లు అభ్యర్థికి, యీ వోట్లలో ఎక్కువగా పడి దాదాపు సంఘంకు లాభం అయింది. ఇప్పుడు, ఆర్థికలో ముగ్గురు ముస్లిములు వున్నారు.

## ప్రజలు మార్పును కోరతారో, లేదో వచ్చే ఎన్నికలలో నిర్ణయం

—రాంచీలో ఇందిరాగాంధి ప్రకటన

రాంచీ, ఫిబ్రవరి 21: మార్పును కోరే వారిని ప్రజలు సమర్థిస్తున్నారో, మార్పును కోరని వారిని సమర్థిస్తున్నారో వచ్చే ఎన్నికలు నిర్ణయించగలవని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ చెప్పారు.

ఈ గోవా ఉదయం ఇక్కడి విమానాశ్రయం వద్ద చేరిన సుమారు లక్షమంది ప్రజల నుద్దేశించి ప్రధాని మాట్లాడుతూ యోగ్యత లను బట్టి సమస్యపై నిర్ణయం తీసికోవాలే గాని లుప్తపడు నినాదాలను మోసపోరాదని చెప్పారు.

ఇప్పుడు మధ్యంతర ఎన్నికలను నిర్వహించడానికి గల కారణాలను శ్రీమతి గాంధి వివరించి సుస్థిరత, సౌభాగ్య సాధనకు కొత్త కాంగ్రెసుకు వోటువేయాలని కోరారు. జనసంఘము అస్థిరమయిన మిశ్రమ మంత్రివర్గాలు ఏర్పాటు చేయవలసిన పరిస్థితి తిరిగి రాకుండా చూడవలసి అమె కోరారు.

ప్రధాని అరగంట సేపు మాట్లాడారు. తాము నిరంతరం వ్యవహరిస్తున్నామన్న ఆరోపణను శ్రీమతి గాంధి ఖండిస్తూ, నలభై కొద్ది మంది చేతులలో కేంద్రీకరణ కావడాన్ని వ్యతిరేకిస్తున్నామనీ అందువల్ల ప్రజలను భయపెట్టాలని వారు చూస్తున్నారనీఅన్నారు.

అనంతరం శ్రీమతి గాంధి హజారిబాగ్‌కు బయలుదేరి వెళ్లారు.

## ఇందిరమ్మ మార్కు సోషలిజం

బెంగుళూరు, ఫిబ్రవరి 21: సంస్థా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ దేవేంద్రప్పకు, ఇక్కడి సమీపంలోని వెన్నవల్లంలో జరిగిన యువజన కాంగ్రెస్ సమావేశంలో ప్రసంగిస్తూ ఇందిరాగాంధి మార్కు సోషలిజం అంటే ఇలా నిర్వచనం చెప్పారు. ధనికులకు లైసెన్సులు. పార్టీకి లాలాలు. పేదలకు వివాదాలు.

శ్రీమతి గాంధి ఈ మధ్యన మద్రాసు నగరంలో ప్రసంగిస్తూ తాను కోరుకున్నదేమనగా ఒక జీవిత విధానం అన్నారని శ్రీ వర్మ చెబుతూ ఆమె కాంగ్రెస్‌లో వున్న ఇతరులకు మాత్రం శక్తి వంచన లేకుండా కృషి చేసి సాధించవలసిన ఒక లక్ష్యం, ఒక ఆదర్శంగా మాత్రమే వున్నదన్నారు.

—:o:—

## తూర్పుగోదావరిలో కుటుంబ నియంత్రణ

కాకినాడ, ఫిబ్రవరి 21: తూర్పు గోదావరిజిల్లా అన్ని పురపాలక సంఘాలలోనూ కుటుంబ నియంత్రణ వక్రోత్సవం జరుగుతున్నది.

కాకినాడ, రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రులలోను, ఇ. ఎస్. ఐ. ఆసుపత్రుల లోనూ పురపాలక సంఘాలలోను లాలాకా ఆసుపత్రులలోనూ స్టెరైలైజేషను చికిత్సలు చేస్తారు. విస్తృత ప్రచారం చేయడానికి సమాచారశాఖవారు కృషి చేస్తున్నారు.

## తమిళనాడు గ్రామోద్యోగులకు వేతనాల హెచ్చింపు

మద్రాసు, ఫిబ్రవరి 21 : గ్రామోద్యోగులకు పంచాయతీ అభివృద్ధి రేటులు రెండవ వేతన సంఘం సిఫార్సుల మేరకు తమిళనాడు ప్రభుత్వం హెచ్చించింది. పెద్దగా పంచాయతీలలోని గ్రామోద్యోగులకుకూడా ఈ హెచ్చు రేట్లు వర్తిస్తాయి. కిందటి 1970అక్టోబర్ 2వ తేదీనుంచి అమలు చేయబడుతున్నట్లు ప్రభుత్వం జారీచేసిన వ్రతికా ప్రకటనలో పేర్కొన్నారు.

హెడ్‌మన్, కరణం, అలారీలు, వెట్టి, అడవుల తూరీలు, దుప్పు వెట్టిలకుకూడా ఈ రేట్లు వర్తిస్తాయి.

పురపాలక ప్రాంతాలకు పంచాయతీ అభివృద్ధి భత్యాన్ని నిర్మించేటప్పుడు విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లుకూడా ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

—:o:—

## శ్రీ చంద్రశేఖర్‌కు స్వల్ప గాయం

### ఎన్నికల సభలో రాళ్ళు రువ్వబడిన ఫలితం

ధర్వాడ్, ఫిబ్రవరి 21 : యుంగటర్క్యా నాయకుడు శ్రీ చంద్రశేఖర్ ప్రసంగించిన ఎన్నికల సభలో కిందటి ఒకటిన్నర వ్యవధి లేక ప్రదర్శనలు రాళ్ళు రువ్వటం జరిగింది. వేదికపైకి ఎగిరి పడ్డాయి రాయి ఒకటి తగిలి శ్రీ చంద్రశేఖర్‌కు స్వల్ప గాయం అయింది.

శ్రీ చంద్రశేఖర్ ప్రసంగించడానికి లేవగానే చంద్రశేఖర్ పెక్కిస్తూ మళ్లీ ఇదే విధి జరుగుతుంది అన్న వదంతులతో కొందరు విద్యార్థులు రాళ్ళు రువ్వారు. అటు తరువాత పోలీసులు ఈ సంఘటన దూరమైనా తరిమి వేశారు.

## శ్రీ చాగంటి శంకరరావు పేరోలుపై విడుదల

### లోక్‌సభకు వరంగలునుంచి పోటీ చేస్తున్న అభ్యర్థి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 21 : వివరాలు జరుగవలసివున్న ఐయిదేగానుంటూ వరంగల్ లోక్‌సభ సీటుకు పోటీచేస్తున్న శ్రీ చాగంటి శంకరరావును ఎన్నికల ప్రచారోద్యమంలో పాల్గొనేందుకు వీలుగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, పెరోల్‌పై విడుదల చేసింది.

విప్లవ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ టి. నాగిరెడ్డి పోటీ శ్రీ శంకరరావు కొంతకాలంక్రితం ఒక కేసులో పంచ భంగా మద్రాసులో అరెస్టు చేయబడ్డారు.

పెరోల్ గడువు పూర్తి అయ్యేవరకూ శ్రీ శంకరరావు పోలీసుల నిఘాలో వుంటారు.

—:o:—

## కోళ్ల పెంపకంపై శిక్షణ కార్యక్రమాలు

### శాఖలో 22 నుంచి నిర్వహణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 21: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, విశాఖపట్నంలోని ప్రాంతీయ కోళ్ళ పెంపకం కేంద్రంలో, కోళ్ళ పెంపకం గురించి రెండు శిక్షణ కార్యక్రమాలు ఫిబ్రవరి 22 నుంచి నిర్వహించారు అని కూడా ఆయన తెలిపారు.

ఈ శిక్షణా కార్యక్రమాలలో మొదటిది, ఫిబ్రవరి 22 నుంచి 24 వరకు, రెండవది 25 నుంచి 27 వరకూ జరుగుతాయి.

రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ పశువైద్యకళాశాలలోని శాఖాధిపతులు, రాష్ట్రప్రభుత్వ పశు సంవర్ధకశాఖ నిపుణులు యీ శిక్షణను యిస్తారు. ఫిబ్రవరి 28వ, విశాఖపట్నంలోని పశువైద్యశాల ఆవరణలో కోళ్ళప్రదర్శనం జరుగుతుంది. ఈ ప్రదర్శనలో ఉత్తమమైనదిగా ఎన్నుకోబడ్డ కోళ్ళకు బహుమతులు ఇస్తారు.

—:o:—

రంగూన్, ఫిబ్రవరి 21: బర్మా విప్లవ ప్రభుత్వాధినేత జనరల్ నెవిన్ చికిత్స కోసం గత రాత్రి బ్రిటన్‌కు బయలుదేరి వెళ్లారని విదేశాంగశాఖ వారు ప్రకటించారు.

## ఆంధ్రనుంచి ద్రాక్ష ఎగుమతికి మంచి అవకాశం: ప్రపంచ ఆహార సంస్థ నిపుణుని అభిప్రాయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 21: ఈ ఏడాది సుమారు 40 వేల టన్నుల ద్రాక్షపళ్ళు, సంవత్సరాన ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమల సంచాలకుల సమాచార భవనంలో జరిగిన ద్రాక్ష తోటల పెంపకందార్ల సమావేశంలో సంఘ కార్యదర్శి శ్రీ మన్‌హార్ ఎస్. సదేల్ చెప్పారు.

హైదరాబాదులోను, రాయలసీమలోను ద్రాక్ష తోటలు వేసే భూములు విస్తీర్ణం బాగా పెరుగుతుందనీ ఇప్పుడు మార్కెట్‌లో నేటి ద్రాక్ష పళ్ళు విపరీతంగా వస్తున్నాయి. మొదట్లో కిలో రు. 4 నుంచి 5 వరకు అమ్మేవి. కాని 1968—69 లో అంగ ఏడు బాగా పండడంతో ద్రాక్ష పళ్ళకు కనీస ధర నిర్ణయించాలని ద్రాక్ష తోటల యజమానుల సంఘం కృషి చేస్తోంది. ఈ సంవత్సరం వాతావరణ పరిస్థితులలో హెచ్చు మార్పు రావడం వల్ల కిలో కూడా బాగానే అమ్మడం జరిగింది. కిలో కనీస ధర రు. 1.50 వరకు ఉంది.

రాయలసీమలో ఎక్కువ ప్రాంతాలు ఆనుకుని వున్న నెల్లూరుజిల్లా శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానం వారు ఇక్కడ ఎక్కువగా ఆదాయం వస్తు

# ఆకాశవాణి

**మంగళవారం, ఫిబ్రవరి 23**

### హైదరాబాద్-ఎ

405.4 మీటర్లు

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.40 సూక్తిముక్తావళి 6.50 స్తుతిమాల 7.15 చిత్రసీమ 7.30 రాధికా పార్థసారథి: వీణ 8.30 సంగీత రూపకం మ. 12.05 చిత్రసీమ 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి 1.40 చిత్రసీమ.

సా. 5.30 వేణువు 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7.30 ఎ. ఆల్. ధనం 8.00 సరిదయపత్రం 8.30 సీరు కొరిన పాటలు 9.15 యక్షగానం 10.35 జనగణమన.

### హైదరాబాద్-బి

కడప 333.3 మీటర్లు
విశాఖపట్నం 322.6 మీటర్లు
సా. 5.55 నుండి రా. 10.35 వరకు

217.4 మీటర్లు

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి సంగీతం 6.35 పండిట్ వోంకార్‌నాథ్‌ఠాగూర్ 7.15 విద్యార్థులకు 7.45 చిత్రసీమ మ. 2.00 వేణువు 2.20 వేణువు.

సా. 5.30 హిందూస్థానీ సంగీతం 6.30 లలిత సంగీతం 6.45 ఫిల్మ్‌గానే 7.45 చిత్రసీమ 8.30 సుగం సంగీత్ 9.00 చిత్ర పరేడ్ 10.30 జనగణమన.

### విజయవాడ

357.1 మీటర్లు

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి లలిత 6.45 సూక్తిముక్తావళి 7.15 జనవిజ్ఞానం 7.30 వాద్య బృందం 7.45 లలిత శిక్షణ 8.30 సంగీత రూపకం.

మ. 11.45 చిత్రతరంగిణి 12.30 కార్మికుల కార్యక్రమము 1.40 పసిడి పంటలు 2.01 టి. శ్రీరామశర్మ: వయోలిన్

సా. 5.30 టి. రామశర్మ: వయోలిన్ 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 పురాణ కాలక్షేపం 6.30 కల్పంత 7.15 పంటసీమలు 7.45 యువభారతి 9.15 డి. పద్మావతి 10.35 జనగణమన.

### మద్రాసు-ఎ

416.7 మీటర్లు

ఉ. 6.00 వందేమాతరం 6.45 సంగీత పుష్పం 7.30 ఎస్. రాధాకృష్ణనాయుడు: క్లారినెట్ 8.45 చిత్రగానం 9.15 వాద్య సంగీతం 9.30 ఎం. నీలకంఠన్‌అయ్యర్ 10.00 భవానీగణేశ్: వీణ 10.30 టి. ఎం. సౌందరరాజన్.

మ. 12.00 లీలావతీగోపాలకృష్ణన్ 1.30 చిత్రగానం 1.40 వాద్యగోష్ఠి.

సా. 5.30 సంగీత పాటలు 6.30 వాద్య సంగీతం 6.45 చిత్రగానం 8.15 ఎం. నీలకంఠఅయ్యర్ 9.15 పాల్గాట్ ఎస్. కృష్ణమూర్తి 10.50 లలిత సంగీతం 11.00 జనగణమన.

## మొరార్జీని చంపి వేసామని బెదిరిస్తూ ఆకాశరామన్న లేఖ

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 21: సంస్థా కాంగ్రెసు నాయకులను ఇటీ ఎన్నికలలోగా చంపివేస్తామని బెదిరిస్తూ వ్రాయబడిన ఒక ఆకాశరామన్న లేఖను గుజరాత్ ప్రదేశ్ సంస్థా కాంగ్రెసు నాయకులు శ్రీ బ్రహ్మకుమార్‌భట్ పత్రికా విలేఖరులకు చూపించారు. మొరార్జీని చంపుతాము అని వచ్చిన పోస్టుకార్డును ఆయన చూపించారు.

ఈ పోస్టుకార్డు దేశాయి పాటీ చేస్తున్న సూరత్ నియోజకవర్గం నుంచే ఎవరో వ్రాశారని ఆయన అన్నారు.

నేను దేశాయిని కాల్చి చంపుతాను ఎన్నికల పర్యటనానంతరం సూరత్‌కు రాగానే వోటర్లకు ద్రోహంచేశారు కనుక ఆయనను ఎంపివేస్తాను అని ఆకాశరామన్న లేఖలో వున్నది. ఈ లేఖను పోలీసులకు యింకా అందజేయలేదు.

## హెలికాప్టర్లు, ఏనుగతో ప్రచారం

జాంఖిగర్, ఫిబ్రవరి 21: జాంఖగర్‌లో కొత్తకాంగ్రెసు ఎన్నికల ప్రచారంలో సాంప్రదాయ పద్ధతిగా ఏనుగును, ఆధునిక పద్ధతిలో హెలికాప్టర్‌నూ వినియోగిస్తున్నారు.

తమ సోదరుడు శ్రీ దలత్‌సింగ్‌జీ జెడేదా తరపున జాంఖగర్ నియోజకవర్గ ఎన్నికకు ప్రచారంలో సుందరంగా అలంకరించిన కనుగులను, హెలికాప్టర్‌లను వినియోగిస్తున్నారు.

## కొన్నిచోట్ల ఎన్నికలు వాయిదా పడినా లోక్‌సభ ఏర్పాటు సవ్యమే

### రాజ్యాంగ నిపుణులు డాక్టర్ సింఘ్వీ అభిప్రాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: కొన్ని రాష్ట్రాలలో ఎన్నికలు వాయిదాపడినప్పటికీ లోక్‌సభ ఏర్పాటు సక్రమమే కాగలదని రాజ్యాంగ, పార్లమెంటరీ వ్యవహారాల అధ్యయన సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షుడు డాక్టర్ ఎల్. ఎం. సింఘ్వీ నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

కేరళలోగాని, పశ్చిమ బెంగాల్‌లోగాని ఎన్నికలు జరగడం ఆలస్యం అయిన పక్షంలో శాసన సంబంధమయిన, తదితరమైన కార్యకలాపాలను నిర్వర్తించడానికి కొత్త లోక్‌సభకు ఎట్టి అవరోధం వుండబోదని ఆయన అన్నారు. అయితే ఎన్నికలను వాయిదా వేయడానికి తగు కారణాలను చూపించాలని ఆయన చెప్పారు.

ప్రజా ప్రాతినిధ్యం చట్టంలోని 153 సెక్షన్ ప్రకారం తగు కారణాలు వున్నవని భావించిన పక్షంలో ఏ ఎన్నికనయినా పూర్తి చేసే గడువును పొడిగించే అధికారం ఎన్నికల సంఘానికి వున్నదని ఆయన అన్నారు.

ఒక నియోజకవర్గంలోకాని, కొన్ని నియోజకవర్గాలలోగాని ఎన్నికను పూర్తి చేయడం అనేది మిగతా నియోజక వర్గాల ఫలితాల ప్రకటనను ఎన్నికల కమిషన్ జారీ చేయడానికి అవరోధం కాబోదని ఆయన అన్నారు. ఒక సారి నోటిఫికేషన్ జారీ కావడం అంటూ జరిగిన తర్వాత లోక్‌సభ సక్రమంగా ఏర్పాటు అయినట్లే కాగలదని డాక్టర్ సింఘ్వీ పేర్కొన్నారు.

## ప్రభుత్వ యంత్రాంగం దుర్వినియోగాలు

### —శ్రీ సి. వి. కె. రావు ఆరోపణ

పెద్దాపురం, ఫిబ్రవరి 21: కాకినాడ పార్లమెంటు స్థానానికి ఇండిపెండెంటు అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ సి. వి. కె. రావు ఇటీవల పెద్దాపురంలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, అధికార కాంగ్రెసు, ఈ ఎన్నికలలో ప్రభుత్వ యంత్రాంగాన్నంతా ఉపయోగిస్తూ, నోరులేని ధనిక వర్గ అభ్యర్థులను మంత్రులు వెంటబెట్టుకుని, సమితి అధ్యక్షులను గ్రామ సర్పంచ్‌లనుసైతం బెట్టుకుని బలవంతంగా ప్రజల దగ్గరకు త్రిప్పుతూ ఇందిరాగాంధి ప్రభుత్వాన్ని బలపర్చమని కోరుతున్నారంటే, కాంగ్రెస్ ఎంత పతనమైపోయిందో గ్రహించవలసిందిగా ప్రజలను కోరారు. భూకమతాలకు పరిమితి నిర్ణయించేరికి భూస్వాములే అభ్యర్థులా? అని ప్రశ్నించారు.

నిర్దిష్టమైన ప్రణాళికలేకుండా అధికారంకోసం 4 ముఖాలు 8 వేషంతోకూడిన ఫ్రంటు ఏర్పాటు చేసుకుని జనసంఘం అభ్యర్థిని నిలబెట్టారు. జనసంఘం రాజకీయాలు ఎటువంటివో వేరే వివరించవలసిన పనిలేదన్నారు. ఈ ఫ్రంటుకి ఇందిరాగాంధి ప్రభుత్వం పనులని కోరడంతప్ప వేరే కార్యక్రమమేమిటో వారికే తెలియదు అనిఅన్నారు.

తాము అవకాశవాద పార్టీల్లో చేరలేదు కోటేదన్నారు. అభ్యుదయ శక్తులతో కలసి ప్రజల శ్రేయస్సుకై పాటుబడగలమన్నారు. తమకు వోట్లన్నిచ్చి గెలిపించమని కోరారు.

మాజీ కమ్యూనిస్టు నాయకులు శ్రీ బొమ్మన చంద్రరావు సభకు అధ్యక్షత వహించారు.

## మిజోకొండలలో పోలింగ్ నిర్వహణ

### ఎంగ్లెనుంచి వాళ్ళకు సిబ్బంది ప్రయాణం

షిల్లాంగ్, ఫిబ్రవరి 21: మిజో కొండల జిల్లాలోని మారుమూల ప్రాంతమయిన పార్వాలో మార్చి 1 న పోలింగ్‌ను నిర్వహించడంకోసం ఎన్నిక సిబ్బంది బృందం ఒకటి మిజో జిల్లా ప్రధాన కార్యాలయమయిన ఐజ్వాల్‌నుంచి మొన్న బయల్దేరి వెళ్లింది. ఈ బృందం వెంట వస్తువాహకులు కొందరు బ్యాలెట్ పెట్టెలను మోసుకొని పోతున్నారు. వీరు ఐజ్వాల్‌కు 150 కిలో మీటర్ల దూరంలో వున్న పార్వాను చేరాలంటే 9 రోజులపాటు కొండల్లో కాలినడకన ప్రయాణం చేయవలసి వుంటుంది. అల్లకల్లోలమయిన మిజో కొండల జిల్లా కవర్ పార్లమెంటరీ నియోజక వర్గంలో భాగంగా వున్నది.

—:o:—

## విజ్ఞతతో కూడిన చర్య

### చవాన్ పర్యటన రద్దుపై ప్రజాసమితి వ్యాఖ్య

హైదరాబాద్, ఫిబ్రవరి 21: కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ వై. బి. చవాన్ తన హైదరాబాద్, తెలంగాణా ప్రాంత పర్యటనలను రద్దు చేసుకోవడం విజ్ఞతతో కూడిన చర్యఅని తెలంగాణా ప్రజాసమితి ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ వ్యాఖ్యానించారు.

ప్రధాన మంత్రి నగరాన్ని మిర్యాలగూడ, నల్గొండ నియోజకవర్గాలను సందర్శించడం ఆమెకు నిరుత్సాహకరమయిన స్వాగతం లభించడం, దానికితోడు ఈ దశలో తెలంగాణా నియోజక వర్గాలలో శ్రీ చవాన్ పర్యటన రద్దు కావడం సమితి వ్యతిరేక వర్గాలలో నిస్తేజతను కలుగజేసింది.

—:o:—

## మాజీ టాణాదార్ భార్యకు 5 ఎకరాల భూమి మంజూరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 21: కడప జిల్లాలోని తల్లప్రొద్దుటూరు రిజర్వు అడవిలో బదెకరాల భూమిని రిజర్వు అడవిమీద తొలగించి, ఆ భూమిని వోణిపెంట టాణాదార్‌గానిచేస్తూ చనిపోయిన శ్రీ టి. బాల సుబ్బయ్య భార్య శ్రీమతి లక్ష్మమ్మకు ఇవ్వవలసినదిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

అడవిలోని సరకును దొంగతనంగా తీసుకుపోతున్న ఒక లారీని 1962 మార్చి 1 న శ్రీ బాల సుబ్బయ్య అడ్డగించగా, ఆలారీ ఆయనపైనుంచి పోయింది. అంత ఆయన చనిపోయాడు.

## 'నేను భవనాలు కట్టడం లేదు'

### జనసంఘం ఆరోపణకు శ్రీమతి గాంధి వాఖ్య

జబల్‌పూర్, ఫిబ్రవరి 21: జనసంఘంలో శ్రీ ఎ. బి. వాజపాయీవంటి నాయకులు తమ పూర్వపు నియోజకవర్గాలను విడిచిపెట్టి ఇతర నియోజకవర్గాలలో పోటీ చేస్తున్నారని ప్రజలకు వారు తప్పుడు హామీలు చేయడమే ఇందుకు కారణమని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ఇక్కడ జరిగిన ఎన్నికల బహిరంగసభలో చెప్పారు.

శ్రీ వాజపాయ్ ఉత్తరప్రదేశ్‌లోని బలరాంపూర్ నియోజకవర్గంలో గెలుస్తానో లేదోనన్న అనుమానంతో గ్వాలియర్‌నుంచి పోటీ చేస్తున్నారని ఆమె అన్నారు.

శ్రీమతి గాంధి రాకకు ముందు జనసంఘంవారు ఆమెపై కొన్ని ఆరోపణలు చేస్తూ కరపత్రాలు సంచిపెట్టారు.

ఈ ఆరోపణలకు ప్రధానమంత్రి బహిరంగసభలో సమాధానం చెప్పారు.

కోట్ల రూపాయలు విలువగల మింక్ కోట్‌ను తాను బహుమతిగా పుచ్చుకున్నానని, పెద్ద భవనాలు కడుతున్నానని జనసంఘం ఆరోపించినదని, మింక్‌కోటు ఖరీదు ప్రపంచంలో ఎక్కడా కోట్ల రూపాయల మేరకు ఉండదని, ఇక భవనాలు ఎక్కడ కడుతున్నానో వారికే తెలియాలని శ్రీమతి గాంధి చెప్పారు.

తన తాతగారు శ్రీ మోతీలాల్ నెహ్రూ సంపన్నుడేనని, కాని ఇప్పుడు తమవద్ద డబ్బు ఏమీ లేదని, అనలు జనసంఘం ఇలాంటి దిగజారుడు ఆలోచనలతో ఆరోపణలు చేయడానికి దాని దివాలాకోరు విధానాలే కారణమని, తమసభలకు ప్రజలు రానందువల్ల ఇతర పార్టీల సభలలో అల్లరిచేసి రాళ్లు విసరడమొక్కటే జనసంఘం ఏకైక విధానమని శ్రీమతి గాంధి అన్నారు.

సభలో కొందరు ఇందిరా వెనకకుపో అని నినాదాలు చేశారు. ఈ నినాదాలకు ఆర్డం జనసంఘం ఖచ్చితంగా వోడిపోవడమేనని ఆమె వ్యాఖ్యానించారు.

శ్రీ గోయింకా పోటీ చేస్తున్న విదిశాలో ప్రధానమంత్రి మాట్లాడుతూ గుత్త పెట్టుబడిదారులు తమ వ్యాపార కేంద్రాలను, సస్థాలను విడిచిపెట్టి మధ్యప్రదేశ్‌లోని వెనుకబడిన ప్రాంతాలలో ఎన్నికలలో పోటీ చేయడానికి కారణమేమిటని ప్రశ్నించారు.

శ్రీమతి గాంధి మధ్యప్రదేశ్‌లో ఎన్నికల పర్యటన నిన్న ముగించారు. ఈమె వేడు బీహార్‌లో పర్యటన ప్రారంభిస్తారు.

—:o:—

## పాక్ జర్నలిస్టులకు శిక్షలు జరిమానాలు

### సైనిక న్యాయస్థానం విధింపు

రావల్పిండి, ఫిబ్రవరి 21: పాకిస్తాన్‌లోని సైనిక శాసన నిబంధనలు ధిక్కరించి వ్యాసాలు వ్రాసినందుకు మొన్న ప్రత్యేక సైనిక న్యాయస్థానం ఇద్దరు జర్నలిస్టులకు కారాగారవాసం, జరిమానాలు విధించింది.

ఇంటర్‌వింగ్ అనే స్థానిక వార పత్రిక సంపాదకుడు శ్రీ షంషుద్ దోహాకు మూడు సంవత్సరాల కారాగారవాసం ఏడువేల అమెరికన్ డాలర్లకు సరిసమానమైన మొత్తాన్ని జరిమానాను సైనిక న్యాయస్థానం విధించింది. పాకిస్తాన్ అబ్సర్వర్ పత్రిక విలేఖరి శ్రీ నయ్యద్ నజీబుల్లాకు అయిదు సంవత్సరాల కారాగారవాసం, అయిదువేల డాలర్ల జరిమానా విధించబడింది.

కింగ్‌సన్ క్రికెట్ టెస్ట్:

## దిలీప్ సర్దేశాయ్ డబుల్ సెంచరీ

### భారత్ జట్టు 387 పరుగులకు ఔట్

కింగ్‌స్టన్, జమైకా, ఫిబ్రవరి 21: భారత్, వెస్టిండీస్‌ల మధ్య ఇక్కడ జరుగుతున్న మొదటి క్రికెట్ టెస్టులో మూడవ రోజుగా నిన్న ఆట ముగిసే సమయానికివెస్టిండీస్ జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టం లేకుండా 36 పరుగులు తీసింది.

అంతకు ముందు భారత జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 387 పరుగులకు ఆలౌట్ అయింది

భారత జట్టు ఇంత స్కోరు సాధించడానికి దిలీప్‌సర్దేశాయ్ ఒక్కడే కారకుడని మనంగా చెప్పవచ్చు. ఏక్‌నాథ్‌సోల్కార్, ప్రసన్నలు అతడికి గట్టిమద్దతు ఇచ్చినప్పటికీ భారత్ మొదటి ఇన్నింగ్స్ అంతా తానే ఆధిక్యతను నిలుపుకొని సర్దేశాయ్ డబుల్ సెంచరీకా ప్పెడు వెస్టిండీస్ పై జరిగిన టెస్టులో డబుల్ సెంచరీ కొట్టిన తొలి భారతీయ ఆటగాడు ఇతడే. సర్దేశాయ్ భారత్ మొదటి ఇన్నింగ్స్ స్కోరు రెండు వికెట్ల నష్టానికి 13 పరుగులుగా వుండగా బ్యాటింగ్ ప్రారంభించి స్కోరు 382 కి చేరుకొన్నప్పుడు 9 వ వ్యక్తిగా అవుటయ్యాడు. మొత్తం స్కోరులో 55 శాతం పరుగులు సర్దేశాయ్ సాధించినవే. ఈ విధంగా ఆయన పెక్కుపాత రికార్డులను అధిగమించాడు. ఆట జరిగిన మొత్తం 511 నిముషాలలో 30 నిముషాలతప్ప మిగతా కాలంనుంతా అతడు ఆడుతూనే వున్నాడు. సర్దేశాయ్ 17 పోర్లతోను ఒక సిక్సర్‌తోను 212 పరుగులు తీశాడు.

ప్రసన్న కూడా నిన్న బాగా ఆడాడు. అతడు 25 పరుగులు తీసి సర్దేశాయ్‌కి బాగా చేయూత ఇచ్చాడు. వారిద్దరూ కలిసి 122 పరుగులు చేశారు.

భారత్ మొదటి ఇన్నింగ్స్ స్కోరులు: అబీద్‌అలీ—6, జయంతిలాల్—5, వడేకర్—8, సర్దేశాయ్—212, దురాని—13, జయసింహా—3, సోల్కార్—61, వెంకటరాఘవన్—4, కృష్ణమూర్తి—10, ప్రసన్న—25, బేడీ (నాట్‌అవుట్)—5, అడపం

మిగిలా 2 వ కాలంలో

కార్డయిట్ ఫ్యాక్టరీ,
అరువంకాడు, (సీలగిరీస్) ఎస్ ఆర్

No. G/GF/1464/70—71
MOB: వనిలేయగల గిర్డర్లు ఉష్ణోగ్రత 1200°సి. వరకుగల హీట్ ట్రీట్‌మెంటే పద్ధతిన్‌కై సీల్డు టెండర్లు కోరబడుచున్నది. ఫర్నేస్ పరిమాణములు—ఎత్తు 305మి.మీ. వెడల్పు 508 మి.మీ. పొడవు 610. మి.మీ. కావలసినవి—ఒకటే. టెండరు ఫారములు మరియు పూర్తి వివరములు కావలసినవారు తేదీ 16-3-71 వరకు దరఖాస్తుపైన జనరల్ మేనేజరు, కార్డయిట్ ఫ్యాక్టరీ, అరువాంకాడు వారినుండి ఉచితముగా పొందవచ్చును.

davp 685 (512) /70

ఉపాధ్యాయులకు, హెడ్‌మాస్టర్లకు, ప్రయివేటు పాఠశాలల, యక్స్‌టీచరు మేనేజర్లకు

విజ్ఞప్తి

మరదీ విరమణ సమస్య విషయములో ఉపాధ్యాయుల తరపున వేసిన 'రిట్టు' విషయంలో 'స్టే' ఉత్తర్వులు వచ్చినవి. రిట్టైరు అయిన ఉపాధ్యాయులకు మరల ఉద్యోగము రాగల అవకాశమున్నది. తరువాత బ్యాచి హైకోర్టులో 5—3—71 వేయబడున్నారము. వీలువెంట సుప్రీంకోర్టులోకూడా రిట్టు వేయగలము. 1959 సంవత్సరములో ప్రయివేటు మేనేజిమెంటులోని పాఠశాలలు ప్రభుత్వంవారు స్వాధీనం చేసుకొనగా, అట్టి పాఠశాలను తిరిగి ఇప్పించమని కోరుచూ ఇప్పుడు వేసిన రిట్టు, 1967 పూర్వం 55 సంవత్సరములు దాటిన హెడ్‌మాస్టర్లు హైకోర్టులో, 60 సంవత్సరములు కావలయునని వేసిన రిట్టు గెలిచిన సందర్భములో, వారలకు స్టే కాలములో రాగల జీతములు గవర్నమెంటు ఇవ్వనందున అట్టి జీతములు రావలసినదని వేసిన రిట్టు మన హైకోర్టులో అడ్మిట్ అయినది. ప్రస్తుతము 55 సంవత్సరములు దాటి అకాడమిక్ సంవత్సరము వరకు సర్వీసులో ఉన్నవారు పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులు, పాఠశాలలు కావలసిన మాజీ మేనేజర్లు, జీతములు కొరకు హెడ్‌మాస్టర్లు, గెజిటెడ్ ఇన్‌స్పెక్టర్లు, మా నలభై పైబడి మీ పాక్కు రక్షించుకోగలరు.

మా సంఘ అధ్యక్షులు శ్రీ ఎస్. భక్తవత్సలం, ఎం. ఏ. ఎల్. ఎల్. బి. ఇరు సుప్రీం కోర్టు న్యాయవాదులు, గొడుగుపేట, ఎచిలీపట్నం, కృష్ణాజిల్లా జనవరినెలలో ఉపాధ్యాయుల కేసుల విచారణకు ఢిల్లీ వెళ్లియున్నారు. సుప్రీంకోర్టులో మార్చినెలలో విచారణకు రాగలవు. రిట్ వేసిన ఉపాధ్యాయులకు మాత్రమే తీర్పు ప్రతిఫలము పొంద అవకాశము ఉన్నందున ఉపాధ్యాయులు త్వరపడగలరు. పేద ఉపాధ్యాయులకు, హరిజనులకు మా సేవ ఉచితము.

భక్తవత్సలం నీధి,
పోను నెం. 642
గొడుగుపేట, బందరు.

గొరిపర్తి మాణిక్యాలు,
సెక్రెటరీ, ప్రీ లీగల్ ఎయిడ్ సొసైటీ (రిజిస్టర్డు)



"కోళ్ళ పెంపకములో క్రొత్త అధ్యాయము"



ఆస్పాల్టిక్ డోర్యా రేకులతో వేసిన శ్రీ కె. శ్రీరాములు అజిత్‌సింగ్‌నగర్: విజయవాడవారి, కోళ్ళఫారం

"ఆస్పాల్టిక్ డోర్యా రేకులు కోళ్ళ ఫారములకు చాలా వుపయోగముగా నున్నవి. అవి చాలా చౌక. మన్నిక ఎక్కువ. వేడి చాలా తక్కువ"

Dr. టి. రామారావు G. M. V. C., P. G, (P.H) M.S (U.S.A)
ప్రాథమిక పశువైద్యశాల ఆఫీసరు. విజయవాడ 3

ఆంధ్రప్రదేశ్ మరియు మైసూరు రాష్ట్రములకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:

బాలాజి అండ్ కంపెనీ,
గవర్నరుపేట, విజయవాడ-2 ఫోన్: 4979

ఉత్పత్తిదారులు:
రైట్ రూఫింగ్స్ లి,
తేనాంపేట, మద్రాసు—18

ఆస్పాల్టిక్ డోర్యా రేకులు

అన్ని రకముల కట్టడములకు అత్యంత శ్రద్ధతో వాడబడుచున్నవి.
రేకు 1 కి రు. 4—60 (పన్నులతో సహా) ఈ క్రింద ప్రదేశములలో స్టాకు లభించును.

* గవర్నరు పేట, విజయవాడ—2
* లాలాపేట, గుంటూరు—3
* షరాఫ్ బజారు, బాపట్ల.
* మెయిన్ రోడ్, నరసరావుపేట.
* కేశవస్వామి పేట, ఒంగోలు.
* సంతపేట, నెల్లూరు.
* మూసాపేట్ల, నంద్యాల.
* క్లాక్‌టవర్ వద్ద, అనంతపురం.
* మునిసిపల్ మార్కెటు షాపు నెం. 4 మహబూబ్‌నగర్.
* సుల్తాన్ బజారు, హైదరాబాదు.
* తహశీల్ ఆఫీసు వద్ద, మిర్యాలగూడ.
* రెబ్బన (ఆదిలాబాద్ జిల్లా)
* వుడ్‌పేట, ఆనకాపల్లి.
* పిఠాపురం, (తూ. గో. జిల్లా)
* తాపేశ్వరం (తూ. గో. జిల్లా)
* లాకులవద్ద, పాలకొల్లు.
* మెయిన్‌రోడు, భీమవరం.
* పవరుపేట, ఏలూరు.
* స్టేషను రోడ్, గుడివాడ.
* ఆర్. బ్రాంచి మార్కెటు వద్ద, ఎచిలీపట్నం.
* ఆంధ్రా బ్యాంకి ఎదుట, పుయ్యూరు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada-3 Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 5667 & 5226